RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 66 ‖ గుంటూరు ‖ మంగళవారం,జూలై 08, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12



# టెక్నాలజీ వినియోగించండి

- క్రైం రేట్ జీవో కావాలి
- క్రైం హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
- జీరో క్రైం రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలి
- సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలి
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలి
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైం రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజీ వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని - మిగతా3లో



## జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

- జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్
- దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.
- దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు
- జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్

## చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు



- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్ధానాలు ఎందుకు ఇచ్చారు?
- ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయ్యరా?
- అడిగితే మక్కెలు విగకొడతాం, తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు.
- కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?.

**కాకినాడ**

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు కచ్చింగా మోసపోతారని.. ఇలా మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్లు అనడంలో తప్పే లేదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం వంగా గీత అధ్యక్షతన పిఠాపురంలో జరిగిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్ధానాలు ఎందుకు ఇచ్చారు? ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయ్యరా?. అడిగితే మక్కెలు విగకొడతాం, - మిగతా3లో

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



- మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారు
- డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారు
- ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా?
- ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారు



## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

- ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహావూర్ హుస్సేన్
- పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశా
- ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా..
- తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడి



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

- పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశం
- ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదు
- 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీ చేస్తాం!

- పనిచేసే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం... వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



**నెల్లూరు**

తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం అని అన్నారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని కార్యకర్త అధినేత అని ఎవరికి ఏ కష్టం వచ్చినా నాకు చెప్పవచ్చునని వారికి తోడుగా ఉంటానని నారా లోకేష్ అన్నారు రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండే విధంగా మనమందరము ఐకమత్యంతో కష్టపడి - మిగతా3లో

## సంపాదకీయం

# అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా -మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝతీఎవ్ ×అ-ఒఖు%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి -(జెనిటికల్లి మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు-) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

# ఆటల లోకానికి అంకితం చేసిన డిజిటల్ ఉత్సవం

డిజిటల్ పరిజ్ఞాన శతాబ్దంలో మానవ జీవితానికి వినోదం అనేది ఒక అంతర్భాగంగా మారింది. ఈ విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన అంశాల్లో వీడియో గేమ్‌లు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. వీడియో గేమ్‌లు సమాజాన్ని, టెక్నాలజీని, మనుషుల ఆలోచనా ధోరణిని మారుస్తున్న సాధనాలు. అవి వినోదాన్ని మాత్రమే కాకుండా, విద్యా, శిక్షణ, పరిశోధనా రంగాలలోనూ వాడబడు. తున్నాయి ఒకప్పుడు బాలల ఆటలుగా మాత్రమే భావించ బడిన వీటి ప్రాధాన్యం, కాలక్రమేణా అనేక మార్గాల్లో విస్తరించింది. టెక్నాలజీ, విజ్ఞానం, కళ, వ్యాపారం, విద్య - ఇలా అన్ని రంగాలను స్పర్శిస్తూ ఒక ఆధునిక సంస్కృతి రూపంలో అభివృద్ధి చెందాయి. ఈ పరిణామాన్ని గుర్తించి, వీడియో గేమింగ్ రంగానికి అంకితంగా ప్రతి సంవత్సరం జూలై 8న 'జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం' నిర్వహించ బడుతోంది. వీడియో గేమ్ అనే పదం వింటేనే యువతలో ఉత్సాహం తారస్థాయికి చేరుతుంది. వీడియో గేమ్ అనే భావనకు మౌలిక రూపం దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఏర్పడింది. 1958లో అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త విలియం హిగిన్బోథమ్ రూపొందించిన 'టెన్నిస్ ఫర్ టూ' అనే సాధారణ ఆట, ప్రాథమిక వీడియో గేమ్‌గా గుర్తించ బడింది. 1972లో 'అటారి' అనే సంస్థ రూపొందించిన 'పాంగ్' అనే ఆట arcade గేమ్ ప్రపంచాన్ని సంచలనానికి లోను చేసింది. అదే ప్రారంభం. ఆ తర్వాత గేమింగ్ రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. 1980ల నాటికి నింటెండో, సెగా వంటి బ్రాండ్ల ద్వారా 'సూపర్ మారియో', 'డాంకీ కాంగ్', 'పాక్-మ్యాన్', 'టెట్రిస్' వంటి గేమ్‌లు ఇంటింటికీ చేరాయి. మూడవ దశలో సోనీ ప్లేస్టేషన్, మైక్రోసాఫ్ట్ Xbox, నింటెండో Wii వంటి గేమ్ కన్సోల్స్ ద్వారా గేమింగ్ ప్రపంచం మరో కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రోజుల్లో వీడియో గేమింగ్ కేవలం ఆటలకే పరిమితం కాకుండా, ఒక నైపుణ్య రంగంగా మారింది. ఆధునిక సాంకేతికత - గ్రాఫిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి పరిజ్ఞానాలతో వీడియో గేమ్స్ మానవ అనుభూతిని తాకే స్థాయికి చేరాయి. ఆన్‌లైన్ మల్టీప్లేయర్ గేమింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గేమర్లతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడుతోంది. మొబైల్ ఫోన్, క్లౌడ్ గేమింగ్ ద్వారా ఎక్కడి



నుంచైనా, ఎప్పుడైనా గేమ్ ఆడే అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. సృజనాత్మకత, తర్క శక్తి, సమస్యల పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయ పడతాయి.తాత్కాలిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక ఉల్లాసం కలిగించడంలో వీడియో గేమ్‌లు పాత్ర పోషిస్తాయి.గేమ్స్ ద్వారా విద్యను ఆకర్షణీయంగా మార్చడంలో ఉపయోగ పడుతున్నాయి. వీడియో గేమ్‌లు సమాజంలో పలు విధాలుగా ప్రభావం చూపిస్తున్నాయి. శిశువయసు నుంచే సృజనాత్మకతను, వ్యూహాత్మక ఆలోచనను, తర్క సామర్థ్యాన్ని పెంపొందించే సాధనాలుగా ఇవి మారాయి. చురుకైన చేతి-కంటి సమన్వయం, వేగవంతమైన స్పందనలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలు - ఇవన్నీ కొంతవరకు వీడియో గేమింగ్ ద్వారా అభివృద్ధి చెందుతాయన్న విషయం పరిశోధనల ద్వారా తేలింది. అంతేగాక, విద్యా రంగంలోనూ గేమ్‌ల వినియోగం పెరుగుతోంది.

భౌతికశాస్త్రం, గణితం, చరిత్ర వంటి అంశాలను ఆకర్షణీయంగా బోధించడానికి ఉపయోగపడే విద్యా గేమ్‌లు ప్రస్తుతం మరింత ప్రాచుర్యంలోకి వచ్చాయి. కళా రంగంలోనూ గేమ్‌లు విశేష ప్రభావం చూపుతున్నాయి. కథా నిర్మాణం, గ్రాఫిక్ డిజైన్, సౌండ్ ఇంజనీరింగ్ వంటి అంశాల సమన్వయంతో గేమ్‌లు కళాఖండాల్లా రూపుదిద్దుకుంటున్నాయి. అంతేగాక, వీడియో గేమ్ పరిశ్రమ ఈ యేటికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 220 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థగా మారిన సంగతి గణాంకాల ద్వారా వెల్లడవుతోంది. భారత దేశంలో గేమింగ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ, 2025 నాటికి 8 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను అధిగమించ నున్నట్లు అంచనాలు ఉన్నాయి. వేలాది యువత గేమ్ డెవలప్‌మెంట్, డిజైన్, టెస్టింగ్ వంటి రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. అయితే వీడియో గేమింగ్ అతి ఎక్కువగా వినియోగించడం వల్ల శారీరక నిష్క్రియత, మానసిక ఒత్తిడి, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీనివల్ల తక్షణ స్పందనల అలవాటు, గమన దోషాలు, హింసాత్మకత వంటి దుష్ప్రభావాలుండవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి గేమింగ్ వినియోగంలో సమయపాలన, నియంత్రణ, వయస్సుకు తగిన కంటెంట్ ఎంపిక - ఇవన్నీ అత్యంత అవసరమైన అంశాలు. జూలై 8వ తేదీ ప్రతి సంవత్సరం వీడియో గేమ్‌ల సామర్థ్యాన్ని, ప్రజల్లో అవగాహన పెంచేలా, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించేలా జరుపుకోవాలి. ఈ రోజున గేమింగ్ చరిత్రను పరిశీలించడం, ఇష్టమైన ఆటలను ఆడడం, కొత్త గేమ్‌లను ప్రయత్నించడం, గేమ్‌ల రూపకర్తలకు కృతజ్ఞతలు తెలిపేలా సోషల్ మీడియాలో భాగస్వామ్యం కావడం వంటి చర్యల ద్వారా దినోత్సవానికి అర్థవంతమైన రూపాన్ని ఇవ్వవచ్చు. వీడియో గేమ్‌లు కేవలం కాలక్షేపానికి కాదు.. అవి మానవ మేధస్సు ప్రతిభకు, సాంకేతిక విజయానికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. అవి బాధ్యతాయుతంగా ఉపయోగించబడినపుడు విద్య, విజ్ఞానం, సృజన, సంపద - అన్నింటికి మార్గదర్శిగా మారగలవు. జూలై 8 - జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం సందర్భంగా ఈ విషయాన్ని మనం మరోసారి గుర్తు చేసుకోవాలి.




రామ కిష్టయ్య సంగన భట్ల...

# భావనలకు బాణీగా నిలిచిన భాషా ప్రవాహ కవి

తెలుగు సాహిత్య ప్రపంచంలో భావా వేశానికి పద రూపమిచ్చిన రచయితలలో నాయని సుబ్బారావు ప్రముఖులు. కవిగా, ఆలోచనా పరుడిగా, తాత్వికుడిగా, ప్రజా భావ జాలానికి ప్రతినిధిగా ఆయన రచనలు తెలుగు భాషకు ఒక గౌరవ చిహ్నంగా నిలిచాయి. 1899 అక్టోబరు 29 న ప్రకాశం జిల్లాలోని పొదిలి పట్టణంలో జన్మించిన ఆయన, సాహిత్యరంగంలో విశేష గౌరవం సంపాదించారు.ఆయన విద్యాభ్యాసం ఎంతోమంది సంపన్నుల సౌకర్యాలతో జరిగిన విద్య కాదు. ఎక్కువగా స్వయం కృషితో, అధ్యయనానికే జీవితం అంకితం చేసిన సుబ్బారావు బహుముఖ విజ్ఞానం ఆయన రచనల్లో ప్రతిఫలిస్తూ, భాషా శిల్పానికి భిన్నమైన విలువలు జతచేసింది. నాయిని రచనలు ఆలోచనాత్మకతకు, భావోద్వేగాలకు, తాత్వికతకు ప్రతిరూపంగా నిలుస్తాయి. ఆయన పదాల పరిమళం గుండెను తాకే సౌమ్యతతో కూడినదీ, ఆలోచనలను కదిలించే మాధుర్యంతో కూడినదీ. ప్రకృతి, ప్రేమ, భక్తి, మానవ సంబంధాలు, సామాజిక విలువలు వంటి అంశాలపై ఆయన కలం సాగింది. ఆయన రచనల్లో తెలుగు నేల ఆత్మ స్పష్టంగా ప్రస్ఫుటమవుతుంది. ఆంగ్ల కవుల ప్రభావం ఉన్నప్పటికీ, ఆయన మాటల్లో భారతీయత పుష్కలంగా పరవళ్లు తొక్కుతుంది. 1937లో వెలువడిన 'సౌభద్రుని ప్రణయ యాత్ర' కావ్యం సాహిత్య ప్రపంచానికి పరిచయమైన నాయిని తొలి ప్రథిత రచన. ఇది ప్రేమ భావోద్వేగాన్ని తేటతెల్లంగా, శిల్ప సంపన్నంగా ఆవిష్కరించిన కవిత్వ మణి కూటమి. ఆ తరువాత వచ్చిన 'మాతృ గీతాలు' (1939) మాతృ భక్తికి అక్షర రూపం. 'వేదనా వాసు దేవము' (1964) జీవన వేదనను నిశ్శబ్దంగా పలికించిన భావసంపన్న గాథ. 'విషాద మోహనము' (1970) లో విరహ వేదన, నిస్సహాయత లాంటి సూక్ష్మ మానసికా నుభూతులను మృదువుగా పాఠకుల హృదయాలలో జాగృతం చేశాయి. 1973లో వెలువడిన "జన్మభూమి" అనే మహాకావ్యం దేశభక్తికి అక్షర రూపంగా నిలిచింది. తల్లి భూమిపట్ల ప్రేమ, సమాజ బాధ్యత, దేశ సంఘర్షణలు, ప్రజాస్వామ్య విలువల ప్రతిబింబం వంటి అంశాల సమ్మిళిత రూపం ఈ కావ్యం. ఇది కేవలం కావ్యం మాత్రమే కాదు, భావజాల స్ఫూర్తికి ఒక అక్షర సాక్ష్యం. ఆయన రచనా శైలిలో గంభీరత, సరళత, భావసారంతో కూడిన పద ప్రయోగం, శబ్ద సౌందర్యం, భావలాలిత్యం కనిపిస్తాయి. ముఖ్యంగా ఆయన పదాలు %-% పాఠకులలో ఓ అంతర్మథనను, ఆత్మ సాక్షాత్కారాన్ని కలిగించే శక్తితో నిండినవిగా ఉంటాయి. భావోద్వేగాలు ఆయన కలంలో కదిలే నీరువంటి శుభ్రమైన ప్రవాహంగా పాఠకుని మనసును తడిపేస్తాయి.విశిష్టమైన కవితా సంపదతో పాటు, ఆయన అనేక ముఖ్య రచనలు చేస్తూ తెలుగు సాహిత్యాన్ని దృఢ పరిచారు. 'సౌందర్య లహరి' అనే అనుసృజనాత్మక కావ్యం ద్వారా శంకరాచార్యుల తాత్వికతను తానెరగిన మానసిక ధోరణితో సమన్వయం చేస్తూ మాతృ దేవత భావాన్ని మేల్కొలిపారు. 'విషాద గానం' ఆయన మానవతా విలాపానికి అక్షర రూపం. 'నయనానందం' అనే పద్య సంపుటి, 'కొండవీటి చాటువులు' వంటి హాస్య వ్యంగ్య పద్యాలు నాయిని రచనా వైవిధ్యానికి ప్రతీకలుగా నిలిచాయి.సాహిత్య రచనలతో పాటు, నాయిని స్వాతంత్ర్య ఉద్యమానికి తనదైన పాత్ర పోషించారు. తెలంగాణ సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, స్వేచ్ఛా భావాన్ని సాహిత్యంలోనూ బలంగా వ్యక్తీకరించారు. పదవీ విరమణ అనంతరం హైదరాబాద్‌కు చేరి, ఆకాశవాణిలో రచయితగా అనేక నాటికలు, ప్రబంధాలు, గ్రామీణ కళా పథాలపై వ్యాసాలు రాశారు. ఆయన వాక్యాలు గ్రామ జీవితాన్ని సజీవంగా చిత్రీకరించాయి. పత్రికల్లో "భాగ్యనగర కోకిల" అనే శీర్షికతో వెలువడిన 25 ఖండికలు ఆయన హాస్య చాతుర్యాన్ని, విమర్శక దృష్టిని, నగర జీవితం పట్ల ఉన్న భావదోష నివారణ ప్రయత్నాన్ని ప్రతిబింబించాయి. అభ్యుదయ భావాలతో కూడిన వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంపై ఉన్న నమ్మకాన్ని చాటి చెప్పే రచనలు నాయినిని ఓ భావవేత్తగా నిలబెట్టాయి.నాయని సుబ్బారావు రచనల ప్రభావం కేవలం ఆయన కాలానికి మాత్రమే పరిమితమై ఉండలేదు. ఆవిధంగా ఆయన కలం ఒక తరం భావ జాలాన్ని నిర్మించింది. ఆయన రచనలు పాఠకుడి అంతఃకరణాన్ని చలించగల శక్తిని కలిగి ఉండటమే కాక, సమకాలీన సంఘటనలకు స్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉండేవి. 1930- 1970ల మధ్య తెలుగు సాహిత్యంలో భావ కవిత్వానికి, వ్యక్తిగత అనుభూతులకూ, సామాజిక బాధ్యతకూ మధ్య ఉన్న గల తూలిక బరువును సమతుల్యంగా మోయగల రచయితలలో నాయిని ముందువరసలో నిలిచారు. తన రచనల ద్వారా ఆయన భావ ప్రకటనకు మాత్రమే కాదు, భావ ప్రభావానికి కూడా మార్గదర్శిగా నిలిచారు. ఆయన వాక్యాల్లో కనిపించే భావ గంభీరత పాఠకుని మనసును వెంటాడుతుంది. ఆయన పదబంధాలు అనుకరణకు కాకుండా, అన్వేషణకు ప్రేరణలుగా మారతాయి. సాహిత్యంలో వినోదం, వివేకం, విలాపం, వేదన అన్నీ ఆయన కలంలో మౌన రాగాలవలె ఉంటాయి. తాను జీవించిన కాలంలో రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాల్లో నాయిని అభిప్రాయాలు విలువైనవి. ప్రత్యేకించి విద్యా. వ్యవస్థపై, ఉపాధ్యాయుల బాధ్యతలపై ఆయన అభిప్రాయాలు ఎంతో ప్రాసంగికంగా నిలిచాయి. "విద్యకు వికాసం ఉండాలి, శిష్యుని హృదయంలో సద్బుద్ధి పూతల్ని నాటే గురువు కావాలి" అన్నది ఆయన నమ్మకం. విద్యార్థుల్లో క్రమశిక్షణ, చింతనశక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి అనన్యం. ఆయన కాలంలో అభివృద్ధి చెందిన హైబ్రిడ్ సాహిత్య ప్రక్రియల మధ్య నాయిని రచనలు తమ స్థిరత్వాన్ని, విలువను నిలబెట్టుకున్నాయి. భావకవిత్వం లోనూ, తాత్విక ప్రసంగాల్లోనూ, హాస్య రచనలూ కూడా ఒకే వ్యక్తిత్వాన్ని పాఠకుడికి గుర్తు చేస్తాయి. ఇదే నాయిని రచనా శైలికి ముఖ్యమైన లక్షణం - భావాల ఏకత్వం, భావోద్వేగాల సమన్వయం. నాయిని హాస్యవ్యంగ్య రచనల విషయం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. 'కొండవీటి చాటువులు' వంటి సంకలనాలలో ఆయన చూపిన సామాజిక పరిష్కార దృష్టి, సామాన్యుని భావాలను హాస్యంతో వ్యక్తీకరించగల సామర్థ్యం ఒక విలక్షణత. ఆయన చాటువుల్లో పదాల సరస్యం, సందర్భానికి తగ్గ వాడకం, వ్యంగ్య ఛాయలు నాటకీయంగా పలికేలా ఉంటాయి. ఈ శైలిని ఆయన వ్యక్తిత్వ శైలిగా మార్చుకున్నారు. అంతేగాక, తెలుగు సాహిత్యంలో తాత్వికత, ఆధ్యాత్మికతను కలగలిపే ప్రయత్నంలోనూ ఆయన ముందుండేవారు. 'సౌందర్యలహరి' అనుసృజనలో ఆయన వ్యక్తీకరించిన దేవీభక్తి, రూపసౌందర్యాల చిత్తరేఖలు కేవలం పౌరాణిక గాథలు కాకుండా, అహంకార-అభిమానం మధ్య భక్తిని ప్రతిబింబించే మానసిక ప్రయాణంగా నిలిచింది. తెలుగు భాషాభిమానులూ, సాహితీ విద్యార్థులూ నాయిని రచనలు చదవాలి అనే ఆవశ్యకత ఇప్పటికీ ఉంది. ఆయన రచనలలో ఆవేశం లేదు, విశ్లేషణ ఉందిబీ అలంకారాలు ఎక్కువ కావు, అర్థ గంభీరత అధికంగా ఉంటుందిబీ వ్యక్తిగతత ఉంది కానీ ఆత్మ నిమగ్నత కాదు -ఇవే ఆయన రచనా ధర్మాన్ని ప్రత్యేకంగా నిలబెట్టే లక్షణాలు. ఆయనకు లభించిన "కళాప్రపూర్ణ" బిరుదు, సాహిత్య అకాడమీ గుర్తింపులు, పాఠకుల ప్రశంసలు - ఇవన్నీ నాయిని సాహిత్య సేవకు అద్దం పడతాయి. కానీ అవి ఆయనను నిర్వచించలేవు. ఎందుకంటే ఆయన రచనలు కాలానికి అతీతంగా, భావనకు సమీపంగా ఉన్న మానవీయ అనుభవాల వెల్లవగా నిలుస్తాయి. ఈ తరానికి సాహిత్యాన్ని జీవన శైలిగా అనుసరించే తరం కావాలంటే, నాయిని సుబ్బారావు రచనలు ఒక దిక్సూచి. ఆయన పదాలు - భావనల అక్షర రూపం. ఆయన జీవిత తాత్విక దృక్పథం - మనల్ని ఆలోచింపజేసే మార్గదర్శకం. ఆయన రచనలు - భావాన్ని బలంగా చాటే ఉదాత్త కళారూపం. కుటుంబంగా కూడా నాయిని వారసత్వాన్ని కొనసాగించారు. ఆయన కుమార్తె నాయిని కృష్ణకుమారి ప్రముఖ కవయిత్రిగా, విమర్శకురాలిగా, అనేక అవార్డులు అందుకున్న సాహితీ శక్తిగా వెలుగొందారు. నాయిని సుబ్బారావు 1978 జూలై 8న ఈ లోకాన్ని వీడి అనంతత్వం లోకి ప్రవేశించినా, ఆయన రచనలు తెలుగు పాఠకుల మదిలో చిరకాలం నిలిచి ఉంటాయి.

# హిందువుల పాలిటి కామధేనువు గోమాత



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

నిస్వార్థ త్యాగం, సౌమ్యత, సహనానికి చిహ్నం గోమాత. హిందూ సమాజంలో గోమాతను దేవతారూపంగా కొలవడం, సంరక్షించే తల్లిగా కొలుస్తారు. హిందూ పురాణాల్లో ఆవును తల్లిగా వర్ణించబడి ఒక దైవిక గోమాతగా ఆరాధిస్తారు. సమృద్ధికి మారు పేరు ఆవు. ఆవె శరీరంలో వివిధ దేవతలను చూవడం జరుగుతుంది. శివుడి ముందు నంది పూజలు అందుకుంటుంది. కోర్కెలు తీర్చే ఆవును కామధేనువు లేదా సురభ అని పిలుస్తాం. కామధేనువు, ఆమె కూతురు నందిలు సంపదకు, సంతానోత్పత్తి, శ్రేయస్సును ప్రసాదిస్తుందని నమ్ముతారు. జగన్నాథుడు, వారి బంధువులు ఆవులతో సంబంధాన్ని కలిగి గోకులంగా పిలువబడుతున్నది. సకల మానవాళికి ఆవులు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రతి ఏట జూలై మాసంలోకి రెండవ మంగళవారం, అనగా 08 జూలై 2025న జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అమెరికాలో గోరక్షణ చేయాలంటూ, మాంసం కోసం అమాయక జీవులైన ఆవులను వాడవద్దని, దానికి బదులుగా చికెన్ తినాలంటూ చేసిన ప్రచారంలో భాగంగా "గోవు ప్రశంస దినం" ప్రారంభమా నేడు పలు దేశాల్లో కూడా నిర్వహించబడుతున్నది.

ఆవులు చేస్తున్న సేవలను అవగాహన పరచడం, వాటి సంరక్షణ అవసరాలను గుర్తించం, వాటిని కుటుంబ సభ్యులుగా భావించడంతో పాటు ఆవులను మాంసం కోసం వాడవద్దనే భావనలను వ్యాప్తి చేయడానికి ఈ వేదికలు ఉపయోగపడతాయి.

ఆవుల లాంటి జీవులను మాంసం కోసం పెంచడం వల్ల పర్యావరణ విధ్వంసం, వాతావరణ మార్పులు, సుస్థిరత, అడవుల నరికివేత, జీవవైవిధ్య నష్టాలు లాంటివి కూడా ప్రభావితం అవుతాయని గమనించాలి. మానవ జీవితాలతో తమ బతుకులను పెనవేసుకున్న సౌమ్య జీవులుగా ఆవులు మానవాళికి పాలు, పాల ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, సహజ ఎరువు, వ్యవసాయ రంగంలో నాగలి/బండి లాగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆవులు పలు దేశాలు, జాతుల ప్రజలకు మాంసం కూడా అందించే నిస్వార్థ జీవులుగా మనల్ని ఆదుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆవుల్లో వెయ్యికి పైగా జాతులు ఉన్నాయి.

వేల సంవత్సరాలుగా ఆవులు మానవ జీవితాలతో సంబంధాన్ని కలిగి ఉంటున్నాయి. పశ్చిమ భారతంలో, ముఖ్యంగా హిందూ సమాజంలో గోవును పవిత్ర ద్రవరూపంగా భావించి పూజించే సంస్కృతి ఉన్నది. అహింస, సమృద్ధికి ప్రతిరూపాలుగా ఆవాలు త్యాగజీవులుగా భావించబడుతున్నాయి. హిందువులు గోవులను రక్షించడానికి గోశాలలు కూడా నిర్వహించడం కొనసాగుతున్నది. సగటున 25 ఏండ్ల వరకు జీవించగల ఆవులు శాఖాహారులు కాబట్టి దానిని మాంసం కోసం వాడవద్దనే ప్రచారం కొనసాగుతున్నది. రోజుకు దాదాపు 10 గంటలు పడుకునే ఆవులు దాదాపు 5 - 7 కిమీ దూరం వరకు వాసన పసిగట్టగలవు.

ఇలాంటి పలు ప్రయోజనాలు కలిగిన కామధేనువులైన ఆవులను కాపాడుకోవడం, దైవ రూపం భావించడం కొనసాగిద్దాం. సమృద్ధి, శ్రేయస్సులను పొందుదాం.

## వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.





రంగారెడ్డి జిల్లా జూలై 07(వుదయం ప్రతినిధి): సోమవారం ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలోరుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు. యూనివర్సిటీప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వనమే మనం, మనమే వనం అని పెద్దలుచెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వంలక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకుతీసుకెళ్లాలని అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధానిపిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూఅమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లలపేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతోనిండిపోతుందని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకుఅప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యంకల్పించడమే కాకుండ, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలాప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలుతయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామనిఅన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగాపెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలాకృషి చేయాలన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలుఅందించామని తెలిపారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలనిప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా

చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళారిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లుఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానని ముఖ్యమంత్రి తెలిపారు. అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్నికాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలోకూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళికపరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకుఅందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,ఉన్నతాధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం లో కలెక్టర్ మహేష్ కుమార్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూలై 07(వుదయం ప్రతినిధి): .( బోడపాటి వరప్రసాద్ )రామచంద్రపురం లో కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రజా ఫిర్యాదుల వేదికకు హాజరై రామచంద్రపురం లో ప్రాంతాలను సందర్శించారు రామచంద్రపురం లో పలు ప్రాంతాలను సందర్శించి ఇందులో భాగంగా డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాలకు వెళ్లి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు డంపింగ్ యార్డ్ నిర్వహణ అనేది పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజారోగ్యా నికి అత్యంత కీలకమైన అంశమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మున్సి పల్ అధికారులకు సూచిం చారు సోమవారం స్థానిక. పట్టణంలో ఎన్నో సంవత్స రాలుగా సేకరిం చబడిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. సమర్థవం తమైన నిర్వహణ లేకపోతే డంపింగ్ యార్డులు తీవ్ర మైన సమస్యలు సృష్టించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. పేరుకు పోయిన చెత్తను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి ఆ చెత్త నుండి మట్టి, ప్లాస్టిక్, ఇతరాలు వేరు చేసే ప్రాసెసింగ్ పరికరాన్ని పరిశీలించి వేరు చేసే ఏజెన్సీ అయిన తరుణి ఏజెన్సీస్ కాంట్రాక్టర్ వారితో 22,500 టన్నుల చెత్త త్వరగా ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘం లో ప్రతిరోజు ఎంతమేర చెత్త సేకరణ జరుగుతుంది అనే విషయాలు మున్సిప ల్ కమిషనర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శిం చారు. దోమల నుండి రక్షణ కొరకు వసతి గృహ కిటికీల కు గుమ్మాలకు దోమల మెస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

వసతి గృహంలో వసతి పొందుతున్న 134 మంది బాలికల వ్యాయామం కొరకు ప్రక్కనే ఉన్న మున్సిపల్ పార్కు యందు కొంతమేర స్థలాన్ని కేటాయించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించి బాలికల కొరకు క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు. తడి పొడి చెత్తలు పునర్వి నియోగం రీసైక్లింగ్ ప్రాపర్ గా నిర్వహిస్తూ ఎటువంటి దుర్గంధం జనావాసాలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త లు పాటించాలన్నారు. డంపింగ్ యార్డ్ నుండి క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా క్రిమిసంహారక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించి మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు సమర్థవం తంగా నిర్వహిం చాలన్నారు అన్నదానాన్ని మహాభాగ్యంగా భావిం చాలన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావర ణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. క్యాంటీ న్లో మెనూ ప్రకారం సమయు పాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిం చారు. భోజన నాణ్యత సంతృప్తి స్థాయి లను లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజన నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేశారన్నారు క్యాంటీన్లో వంట పాత్రలు కంచాలు పరిశుభ్రత శుభ్రత కు వాడే సర్ఫులు, సబ్బు లు , టోకెన్ల జారీ, భోజనం వడ్డన వంటి ప్రక్రియలతో పాటు మౌలిక వసతులను ఆయన క్షుణ్ణం గా పరిశీలిం చారు. పరిశుభ్రతకు అత్యం త ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి దాతృత్వాన్ని చాటుకోవా లన్నారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాం టీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు..విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీ న్లను ఆశ్రయించి ఆకలి తీర్చుకుంటున్నారనడం లో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు హెటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్న క్యాం టీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు.

తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొ%శీ%టు న్నాయన్నారు విద్యార్థు లు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తు న్నారన్నారు నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపి స్తోందన్నారు ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావ రణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతిగృహ అధికారులు, తాసిల్దార్ బి మృత్యుంజ యరావు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 07(వుదయం ప్రతినిధి) నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు, %ష్ట్రజూం:// ఔుజశీఋఖు.స్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు.విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి.2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి అని 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు అని అన్నారు ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు.డిసెంబర్ 13,తేది న పరీక్షా నిర్వహణ జరుగుతుంది అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సమాచారం కొరకు 9110782213,7993263431,హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

## న్యూ గీతాంజలి, కాకతీయ మెమోరియల్ స్కూళ్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి

## బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ జూలై 07 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ కి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కుర్వ పల్లయ్య రెండు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంలపై వినతిపత్రంను ఇవ్వడం జరిగింది. అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం తూంకుంట గ్రామ సమీపంలో విద్యార్థులతో వస్తున్న రెండు బస్సులు ఎదురెదురు రావడంతో రోడ్డు వెడల్పు లేక, డ్రైవర్ల ఓపిక లేని తనంతో త్రుటిలో ప్రమాదం తప్పిపోయింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూఐజ మండలంలోని తూముకుంటకు వెళ్లే మార్గంలో ప్రవేట్ స్కూల్ బస్సులు టక్కర్ కావడం అంటే దానికి కారణం డ్రైవర్ల నిర్లక్ష్యం, యజమానుల నిర్లక్ష్యమని అన్నారు. ఒకవేళ ఈరోజు జరగరానిది ఏదైనా జరిగి పిల్లలకు ఆక్సిడెంట్ అయ్యి ఉంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు.? కేవలం వ్యాపారం కోసమే బస్సులను ఊర్లోకి పంపి విద్యార్థులను గొర్రెల్లాగా దాంట్లో కుక్కుకొని తీసుకరావడం రావడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రవేట్ పాఠశాలల యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రవేట్ బస్సులకు ఫిట్నెస్ లేదు, పర్మిట్ లేదు, ఇన్సూరెన్స్ లేదు, బస్సులో అద్దాలకు జాలిలు ఏర్పాటు లేదు. ఓవర్ స్పీడ్ తో వస్తుంటే కూడా అరికట్ట పరిస్థితి లేదు. సీట్లకు మించి విద్యార్థులను నిలబెట్టుకొని తీసుకొని వస్తున్నారు.

దీన్ని అరికట్టాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేస్తే శ్రీ కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి గుండా లాగా డ్రైవర్స్ ని పెట్టి విద్యార్థి సంఘాల పైకి దాడికి ప్రేరేపించడం అంటే ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు ఎంత బరితెగిస్తున్నాయో ఈ జిల్లాలోని తల్లిదండ్రులు గమనిస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల పైన ఎమ్ఈఓ లు పర్యవేక్షణ చేయడం లేదు. డిఇఓ పర్యవేక్షణ చేయడం లేదు. ఇప్పటికే జిల్లాలో బుక్కుల పేరుతో, దుస్తుల పేరుతో, ఫీజుల పేరుతో కోట్ల రూపాయల్ని దోచుక తింటూ భారీగా దోపిడీ అవినీతి కీ పాల్పడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితిలో ప్రైవేటు స్కూల్లో యజమాన్యంలు ఉన్నాయని తెలిపారు. స్కూళ్లలో సదుపాయాలు లేవు, నాణ్యమైన విద్య లేదు. విద్యార్హత లేని టీచర్లు, నాసిరకమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా తాగుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన కూడా చర్యలు తీసుకోకపోవడం మరి దేనికి సంకేతమో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల కృష్ణ రెడ్డి, మహేష్, మహదేవ్, రంగస్వామి, నరసింహ, శీను, తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా, హిరోషిమా యూనివర్శిటీల భాగస్వామ్యం



హైదరాబాద్, జూలై 7, 2025: మహీంద్రా యూనివర్శిటీ జపాన్‌లోని ప్రఖ్యాత హిరోషిమా యూనివర్శిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఒప్పందంపై మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి, హిరోషిమా యూనివర్శిటీ అధ్యక్షులు డాక్టర్ మిత్సుఓ ఓచిలు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి విద్యా నైపుణ్యం, పరిశోధన ఆవిష్కరణ, సాంస్కృతిక మార్పిడికి ఇది ఒక ముందడుగుగా చెప్పవచ్చు. ఈ భాగస్వామ్యంలో 3ం1 ఇంజనీరింగ్ అండర్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఉంది. ఇందులో విద్యార్థులు మొదటి మూడు సంవత్సరాలు హైదరాబాద్‌లో, చివరి సంవత్సరం హిరోషిమా యూనివర్శిటీలో విద్యను అభ్యసిస్తారు. జపాన్‌లో గడిపే సమయంలో కోర్సు పూర్తి చేయడమే కాకుండా గ్రాడ్యుయేషన్ థీసిస్‌ను కూడా రూపొందించాల్సి ఉంటుంది. ఇది పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు హిరోషిమా యూనివర్శిటీ నుంచి ఒక సర్టిఫికెట్, మహీంద్రా యూనివర్శిటీ నుంచి తుది డిగ్రీ లభిస్తుంది. హిరోషిమాలో పొందిన క్రెడిట్స్‌ను మహీంద్రా యూనివర్శిటీ తుది డిగ్రీలో విలీనం చేస్తుంది. మహీంద్రా యూనివర్శిటీకి చెందిన తొలి బ్యాచ్ విద్యార్థులు 2026 విద్యా సంవత్సరంలో హిరోషిమాలో తుది సంవత్సరం చదువును ప్రారంభించనున్నారు. ఈ అరుదైన అవకాశానికి ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుంది. విద్యార్థులు హిరోషిమా యూనివర్శిటీలో ట్యూషన్ ఫీజు చెల్లించాలి. పరీక్షా ఫీజు, ప్రవేశ ఫీజును యూనివర్శిటీ మాఫీ చేయనుంది. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ పరిశోధనలో అగ్రగామిగా ఉన్న హిరోషిమా యూనివర్శిటీతో భాగం కావడం గర్వంగా ఉందన్నారు. విద్య అంతర్జాతీయ స్థాయిలో ఉండాలన్న మా లక్ష్యంలో ఇది ఒక కీలకమైన మైలురాయి అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా మా విద్యార్థులు హిరోషిమాలో చివరి సంవత్సరం చదవడం అకడమిక్, సాంస్కృతికంగా ఎంతో ప్రయోజనకరం అన్నారు. పరస్పర సంబంధాలతో నడిచే ప్రపంచంలో గ్లోబల్ నిపుణులను తయారు చేయడమే ఉమ్మడి లక్ష్యమన్నారు. ఈ డిగ్రీతో పాటు ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టుల ప్రోత్సాహం, అధ్యాపకులు, పరిపాలన సిబ్బంది మార్పిడి, అండర్‌గ్రాడ్యుయేట్, పీజీ విద్యార్థుల పరస్పర మార్పిడి, అకడమిక్ ప్రచురణలు, పరిశోధన ఫలితాల పరస్పర వినిమయం కూడా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా హిరోషిమా యూనివర్శిటీ అధ్యక్షులు డాక్టర్ మిత్సుఓ ఓచి మాట్లాడుతూ విద్యా ప్రావీణ్యాన్ని పెంపొందించనున్నామని తెలిపారు. యువ ప్రతిభను నైపుణ్యంగా తీర్చిదిద్దడం, ప్రపంచ ప్రాధాన్యత గల అంశాలపై ఉమ్మడిగా పరిశోధనలు చేయడం లక్ష్యమన్నారు. హిరోషిమా విశ్వవిద్యాలయం ప్రపంచ విద్యా నెట్‌వర్క్‌లోకి మహీంద్రా విశ్వవిద్యాలయాన్ని స్వాగతిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నామన్నారు. ఈ భాగస్వామ్యం దీర్ఘకాలికంగా కొనసాగుతుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా యూనివర్శిటీకి చెందిన అసిస్టెంట్ డీన్, అకడమిక్స్ అండ్ ఆర్ %డ% డీ, ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ విశాలాక్షి తలకొకుల, డీన్, సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్ డాక్టర్ రాజిందర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై07(వుదయం ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

# అతి భారీ వర్షాలు

ఆదిలాబాద్, జూలై 07(వుదయం ప్రతినిధి): తెలంగాణలో నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది.

## పరువలు తొక్కుతున్న పొచ్చెర జలపాతం

బోథ్, జూలై 07(వుదయం ప్రతినిధి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు జలపాతాలు జలకళను సంతరించుకున్నాయి. బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం పరవళ్లు తొక్కుతూ మనసును హత్తుకుంటోంది. పొచ్చర అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. భారీగా వరద నీరు చేరుకోవడంతో ఉధృతంగా ఉరకలేస్తోంది. పర్యావరణ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంటోంది.

## పారిశుద్ధ్య నిర్వహణ లోపంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

జనగామ, జూలై 07(వుదయం ప్రతినిధి):జనగామ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ లోపంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక నెహ్రూ పార్క్ నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు రోడ్లు ఊడుస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.

## నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

సిద్దిపేట, జూలై 07(వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. హత్నూర మండలం దౌల్తాబాద్ కు జీపు జాత సోమవారం చేరింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.

## పని గంటల పెంపు జీవో ఇవ్వడం అమానుషం: మడుపల్లి

## గోపాలరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి



మధిర జూలై 7 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం జారీ చేసిన పనిగంటల పెంపు జీవో–282ను వెంటనే రద్దు చేయాలని. డిమాండ్ చేస్తూ మధిర భగత్ సింగ్ సెంటర్ నందు జీవో కాపీలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ పనిగంటలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవోలు కొనసాగించే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు పెంచడం కోసం కార్మికుల శ్రమను దోపిడీ చేయడం కోసం పని గంటల పెంపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్మికులకు నష్టం చేసే ఈ జీవోను తక్షణం రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు, పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు గవరరాజు ధనలక్ష్మి పెంటి వెంకట్రావు పుచ్చకాయల కిషోర్ అప్పన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగు లాభదాయకం:

## ఉద్యాన అధికారి విష్ణు



మధిర జూలై 7 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని సిద్దినేనిగూడెంలో సురంశెట్టి కిశోర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు, వ్యవసాయ అధికారి, సాయిదిక్షిత్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రామ కృష్ణ పాల్గొన్నారు. ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ ప్రస్తుతపరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది.ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ,ఎస్టీ లకు 100 శాతం,%దీజ% లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ విధంగా, ఆయిల్ పామ్ మొక్కలకు, తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు మరియు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.

## రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని అక్కడి నుండి అప్పక్ పల్లి నూతన భవనంలోకి ఇటీవల మార్చారు. ఆసుపత్రి మార్పుతో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పక్ పల్లిలోని నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ను వారి కార్యాలయంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి చర్చించారు. ఆసుపత్రి తరలించడం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ స్పందిస్తూ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి ప్రతి 15 నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు నడుస్తుందని వివరించారు. ఆసుపత్రికి రోగుల వెంట వచ్చేవారు కూర్చునేందుకు కుర్చీలు లేవని, భీష్మరాజ్ ఫౌండేషన్ తరుపున కుర్చీలను అందజేయాలని కోరగా, అందుకు రాజ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కుర్చీలను అందజేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ను కలిసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, శివరాజ్, ఎం.సంతోష్, మన్నె గోపాల్, వై.సంతోష్, నందుకుమార్, అశోక్, శ్రీనివాస్, నాగురావు, నర్సింహ, కృష్ణ యాదవ్, రాజు, రాము తదితరులు ఉన్నారు.

## పప్పుదినుసుల పంటను

## ప్రోత్సహించేందుకు రాయితీపై విత్తనాలు

ఏవో సుష్మ



బెల్లంపల్లి, జులై07 (వుదయం ప్రతినిధి) పప్పు దినుసుల పంట ను పోత్సహించేందుకు ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రైతులకు రాయితీ పై విత్తనాలను అందజేయడం జరుగిందని తాండూరు మండల ఏవో సుష్మ అన్నారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయం లో జాతీయ భద్రతా పథకం ద్వారా రాయితీపై వచ్చిన కంది విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులు రాయితీ పై అందజేస్తున్న కంది పంట పండించి తిరిగి విత్తనాన్ని ఉత్పత్తి చేసి రైతులు వాడుకోవాలి ,పత్తి పంట సాగు చేసే రైతు పత్తిలో అంతర పంటగా కంది పంటను సాగు చేసుకోగలరు దీని వల్ల నేల గుల్ల బారడమే కాకుండా అధికంగా ఆకు రాలే గుణం ఉండి నేలలో సేంద్రియా కర్బనాన్ని పెంచుతు%శీ%దని తెలిపారు. కంది పంట నేలలో నత్రజని పోషకాన్ని పెంచే గుణాన్ని కలిగి ఉంటు%శీ%ది అందు వల్ల రైతులు పత్తిలో అంతర పంటగా కంది పంటను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో విస్తరణ అధికారులు శంకర్, వెంకటేష్ ,రైతులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ డ్రైవర్ వెంకటేశ్వర్లు



మధిర జూలై 7 (వుదయం ప్రతినిధి) మధిర డిపో సూపర్ లగ్జరీ బస్సు బీహెచ్ఈఎల్ నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరుసిహెచ్. హనుమంత రావు నారాయణపురం(బోనకల్–మండలం) జేఎస్టీయూ నుండి బోనకలు క్రాస్ రోడ్డుకు ప్రయాణం చేస్తూ తన బ్యాగ్ ను తను కూర్చున్న సీట్ లో మర్చిపోయి బస్సును బోనకల్ క్రాస్ రోడ్ లో దిగి వెళ్ళినారు.బస్సు డిపోకి వెళ్ళిన తర్వాత బస్సు లో బ్యాగ్ ఉండడం గమనించిన ఆ బస్సు డ్రైవర్ ఏ వెంకటేశ్వర్లు బ్యాగ్ ను చెక్ చేయగా బ్యాగులో2000 నగదు,బంగారపు నక్లేస్,బంగారపు చైన్,బంగారపు చెవి దిద్దులు,మొబైల్ ఫోన్ఉన్నవి.సదరు ప్రయాణికుడు బ్యాగ్ ని మర్చిపోయిన విషయం గ్రహించి డిపో వద్దుకూ రాగ సుమారుగా పది లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను ప్రయాణికుడి కి ట్రాఫిక్ ఇంచార్జ్ బి వెంకటేశ్వర్లు,మధిర బస్టాండ్ కంట్రోలర్, ఎన్.కె కాలేషా, సెక్యూరిటీ సిబ్బందిసమక్షంలో లో బ్యాగ్ ను ప్రయాణికుడికి అందజేయడం జరిగింది.పోయిన బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు డ్రైవర్ కి డిపో మేనేజర్ డి. శంకర్రావుకి మధిర డిపో సిబ్బంది కి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేంసూరు లో శ్రీనివాస్ ఏపీఓకు ఘన నివాళి



సత్తుపల్లి జులై 8 (వుదయం ప్రతినిధి) జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలో కమ్మగాని శ్రీనివాస్ ఏ.పీ.ఓ మరణించిన సందర్భంగా వేంసూర్ మండల ఉపాధి హామీ కార్యాలయంలో శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్,ఎపి.ఓ. , ఈ.సి. యం. శంకర్ కంప్యూటర్ ఆపరేటర్లు యం.డి. జలీల్ ఖాన్, జి.నాగేశ్వర రావు , టెక్నికల్ అసిస్టెంట్స్ ఎ.సంగయ్య , యస్. రజనీ ప్రియ , యన్.విరబాబు, కే. దేవమని, తదితరులు పాల్గొన్నారు .

## బాలకేంద్రంలో అడ్మిషన్లు ప్రారంభం



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని బాల కేంద్రంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. 2025-2026సంవత్సరంకు గాను బాల కేంద్రంలో కళాంశాలు నేర్చుకునేందుకు 5 సంవత్సరాల నుండి 16సంవత్సరాల విద్యార్థిని – విద్యార్థులకు ఈ అవకాశం కల్పించినట్లు మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 7గంటల వరకు సితార్, తబలా, గాత్రం, నృత్యం వివిధ కళాంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు, ఎస్సి ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి 20రుపాయలు ఓసి, బిసి లకు 50రూపాయలు అడ్మిషన్ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

## బండారు నరసింహారావు



మధిర జూలై 7 (వుదయం ప్రతినిధి) రైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. రానున్న రోజుల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మధిర మార్కెట్ రెగ్యులర్ మార్కెట్ గా చేస్తామన్నారు. సోమవారం జరిగిన కొనుగోళ్లలో జెండా పాటగా కాలసాని లక్ష్మీపతి అనే రైతు పండించిన 118 బస్తాల తేజ రకం మిర్చి 13,200 రూ లతో కొనుగోలు చేశారు. ప్రజా ప్రభుత్వం లో వరి సన్నధాన్యానికి రూ. 5వందల బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ. 12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండారు నరసింహారావు అన్నారు.

## టీటీడీ సేవా కార్యక్రమాలలో పేటవాసులు



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవా కార్యక్రమాలు చేసేందుకు నారాయణపేట వాసులు తరలి వెళ్లారు. గత వారం రోజులుగా సేవా కార్యక్రమాలు చేస్తూ భక్తులకు అనుకూలంగా పలు సలహాలు సూచనలు అందజేస్తూ సేవలు చేస్తున్నట్లు వారు తెలిపారు. దేవస్థానంలో సేవలు చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించి ఈ కార్యక్రమాలలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలలో శేఖర్ రెడ్డి, మహంకాళి మందిర్ బూరెల శివకుమార్, వినయ మిత్ర యాదవ్, పేరపళ్ళ అశోక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన

### –సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



అలంపూర్ జూలై 07 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలం నౌరోజి క్యాంప్ గ్రామానికి చెందిన బి. రామకృష్ణ పాముకాటుతో స్వర్గస్తులైన విషయాన్ని అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు తెలుసుకుని గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్ళి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని గనిపై జేఏసీ గేట్ మీటింగ్



బెల్లంపల్లి, జులై07 (వుదయం ప్రతినిధి) ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ నాయకులు కార్మికులను కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి చిప్ప నర్సయ్య, దాగం మల్లేష్, టీబీజీకేఎస్ నుంచి వెంకటరమణ, ఐఎన్టీయూసి నుంచి కుక్కల ఓదెల్, సిఐటియు నుంచి ఎన్. వెంకటస్వామి లు మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడులను కేంద్రం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ ల పేరుతో కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు కార్మికుల హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ సార్వత్రిక సమ్మెలో శాంతిఖని గని నుంచి ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే రోజు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శి, గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, నాయకులు బియ్యాల వెంకటస్వామి, జె. ప్రవీణ్ కుమార్, హనుమంతరావు, దాడి రమేష్, మిట్టపల్లి రమేష్, రత్నం ఐలయ్య, శ్యామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలంపాడు రిజర్వాయర్ నుండి కుడి కాలువకు నీటిని విడుదల చేసిన

### –ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





గద్వాల జూలై 07 (వుదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడి కాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటి విడుదల చేయడం జరిగినది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్ హౌస్ ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధంగా వరి కొనుగోలు కేంద్రాలను చేయడం జరిగినదని తెలిపారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుంది. కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందే నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంఘం నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే

### –మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి జులై 07(వుదయం ప్రతినిధి) ఈ ప్రాంత రైతుల గోసను మంథని ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. జులై 7 వచ్చిన వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారూ మడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు నిర్లక్ష్యం చేశారన్నారు. మంథని ఎమ్మెల్యే గద్ద తన పిల్లలను తానే చంపుకుని తిన్న చందంగా మంథని ప్రజల పరిస్థితి ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్లను నీరు లేక ఎండిపోతున్న దృశ్యం కనబడుతుందన్నారు. భూగర్భ జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపాదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నెపెల్లి మోటార్ల ద్వారా వాడుకోవచ్చని ,వాటిని వినియోగిస్తే తెలంగాణకు సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు. ఆయన వెంట నాయకులు మోహన్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు

### –మాస్టర్జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



హనుమకొండ, జూలై 07 (వుదయం ప్రతినిధి) : విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు ఉందని కుడా మాజీ చైర్మన్, మాస్టర్జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సోమవారం మడికొండ మాస్టర్జీ పాఠశాల స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు శ్రమించాలని, మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని , సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని చెప్పారు. కౌన్సిల్ లో ఎన్నికైన హెడ్ గర్ల్ ముక్తి, హెడ్ బాయ్ మల్లేశ్వర్, మిగతా విద్యార్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలో, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఏవో రమేష్ బాబు, సుధాకర్, మహేష్, సంగీత, మధుసూదన్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి

గద్వాల జూలై 07 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు,



వెంకట్రావు, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కే వెంకటేష్, జి వెంకటేష్, బలరాం, తిరుమల్, కృష్ణ, ధరూరు కృష్ణ, రాఘవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో

## -అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఆరోగ్య శిభిరం



అన్నపురెడ్డిపల్లి జూలై 7 : (వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రియాంక, ఆధ్వర్యంలో సిబ్బంది తో కలసి అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఒడ్డుబజార్ ఏరియా లో ఇంటి ఇంటి సర్వే నిర్వహించి తదనంతరం వైద్య శిభిరం ఏర్పాటు చేసి మొత్తం 50 మంది రోగులను పరీక్షించి. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగినది. వర్షాలు పడుతున్నాయి కనుక ఇంటిలోపల వాడని తొట్లలో పగిలిన గిన్నెలో కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని , మన ఇంటి పరిసరాల శుభ్రత కుటుంబ ఆరోగ్యానికి మూలమని డాక్టర్ ప్రియాంక. తెలియజేసినారు మధుమేహం, రక్తపోటు మందులు వాడేవారు ప్రతి నెల క్రమం తప్పకుండా ఉప కేంద్రాలలో పరిక్షలు చేయించుకోవాలని అలాగే మందులు క్రమం తప్పకుండా వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక హెచ్ ఎస్ ప్రకాశ రావు, ఎంఎల్ హెచ్ పి సోనియా, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆశా కార్యకర్తలు నాగమణి,బేబీ, కరుణ పాల్గొన్నారు...

# ఘనంగా వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రాఘవేందర్ జన్మదిన వేడుకలు

వెల్దండ జులై 7 (వు దయం ప్రతినిధి) వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పసుపుల రాఘవేందర్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో రాఘవేంద్ర చేత కేక్ కట్ చేసి తినిపించి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మండల



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా యూత్ కార్యదర్శి పూరి రమేష్, తక్కలపల్లి శేఖర్, పుల్లయ్య, పలువురు ఉన్నారు

# ఘనంగా నృసింహా సేవా సమితి

## -పంచమ వార్షికోత్సవం



బెల్లంపల్లి, జులై07 (వుదయం ప్రతినిధి) లక్షట్ పేట మున్సిపాలిటి ఇటిక్యాల గ్రామంలో నృసింహా సేవా సమితి స్థాపించి ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సేవా సమితిద్వారా ఎవరైనా గ్రామంలో చనిపోతే వారి దహన సంస్కారాలు పూర్తి అయి ఇంటికి వచ్చే లోపల వారికి అన్న ప్రసాద కార్యక్రమం అందించడం జరుగుతుందని తెలిపారు. కుల మత బేధాలు లేకుండా మృతుని కుటుంబాని మానవతా దృక్పథంతో సేవ చేయాలని సంకల్పించి ఐదు సంవత్సరాల క్రితం కొందరు సభ్యులు కమిటిగా ఏర్పాటు చేసుకొని సేవాసమితిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని విశ్వశాంతి విద్యాలయంలో కమిటీ సమావేశం అయ్యారు. ఈ కమిటీ అధ్యక్షులు నరేంద్రల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామానంద స్వామి గౌరవ అధ్యక్షులు పాటిబండ్ల శ్రీరామ్మూర్తి, గొల్లపల్లి శ్రీధర్ ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి నిమ్మ రత్నాకర్, కోశాధికారి దుంపటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కుటుంబంలో కోల్పోయిన ఆత్మీయుల కోసం ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు వారి వారి అభిప్రాయాలు సూచనలు చేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మన ఊరు తో పాటు ప్రతి గ్రామములో ఏర్పాటు చేయాలని సూచనలు వారి సలహాలు కూడా అందించడం జరిగింది గ్రామంలో యువత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి మనసుతో నిర్మలమైన ప్రేమతో ముందుకు సాగాలి అంటూ యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యువత పాల్గొన్నారు.

# ఘనంగా పానుగంటి ప్రథమ వర్ధంతి

జులై 7 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, తుమ్మల ప్రధాన అనుచరుడు పానుగంటి సత్యం కి దమ్మపేట ప్రెస్ క్లబ్ ఘన నివాళి ఘటించారు దమ్మపేట గ్రామ పెద్దగా గత ఐదు దశాబ్దాలు సేవా కార్యక్రమాలు చేసి, రాజకీయ పదవులకు వన్నె తెచ్చి, సామాన్యుడి నోటి వెంట అన్నా అని పిలవబడే పానుగంటి సత్యం 2024 వ సంవత్సరం, జూలై 7 వ తేదీన పరమపదించారు. పానుగంటి సత్యం తనయుడు లక్ష్మణ్ గౌడ్ నిర్వహించిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో దమ్మపేట నలుమూలల గ్రామవాసులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పానుగంటి సత్యం 18 సంవత్సరాల వయసులోనే ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం తో సేవ చేస్తూ, దమ్మపేట మండల రాజకీయాల్లో గడిచిన ఐదు దశాబ్దాల్లో తనదైన శైలిని చూపించారు. మండల ప్రజలకు, జిల్లా నాయకులకు పానుగంటి సత్యం పేరు తెలియని వారు లేరు అనడంలో ఆశ్చర్యం లేదు, పానుగంటి సత్యం 30 సంవత్సరాలకు పైగా మండల పార్టీ అధ్యక్ష పదవులు చేశారు. 1969లో తెలంగాణ ప్రజా సమితి పార్టీ తో కలిసి తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రధాన అనుచరుడుగా మూడు దశాబ్దాలు పైగా వారితో కలిసి పని చేశారు, చేసిన పలు సేవా కార్యక్రమాలను తలచుకొని వారి అభిమానులు పానుగంటి సత్యం కి జోహార్లు అమర్ రహే, సత్యం అన్న సాధించిన ఆశయాలను అభిమానులుగా కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు అడపా లచ్చయ్య దొర, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, అక్కం సత్యనారాయణ, పిట్టల రాంబాబు, తోట మల్లేశ్వరరావు, గట్ల శ్రీనివాసరావు, కారుమూరి సతీష్, రావు రవిశంకర్, రొయ్యల బాబురావు, కవులూరు వినోద్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ విద్యార్థి. నీ జీవితం నీ చేతిలో

## -మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ మేడికొండ వెంకటేష్





అలంపూర్ జూలై 07 (వుదయం ప్రతినిధి) ఓ విద్యార్థి నీ బలం నీవే, నీ బలహీనత కూడా నీవే...!లి అని మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్ అన్నారు. సోమవారం యాపదిన్నె ప్రభుత్వ పాఠశాలలో గ్రామ పెద్దలు, పాఠశాల అధ్యాపకుల ఆహ్వానం మేరకు 9,10వ, తరగతి విద్యార్థులకు “అభిరుచి – ఆత్మ విశ్వాసం” అన్న అంశాలపై అవగాహన కల్పించటం జరిగింది. నేను బలహీనున్ని అని భావిస్తే ఉన్న చోటే ఎదుగుదల లేకుండా ఆగిపోతావ్, బలవంతుడిని అనుకుంటే అపార విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తావ్. ఇష్టపడి కష్టపడి చదివి నీ జీవితాన్ని ఉన్నతంగా తీర్చుకోవాల్సిన బాధ్యత నీదే అని వివరించారు.

# రహదారి ఇలా మరి ప్రయాణం ఎలా.?



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రధాన రహదారి పై ఓవైపు వాహనాల పార్కింగ్ మరోవైపు గుంతలుగా ఏర్పడిన రహదారిపై ప్రయాణం ఎలా కొనసాగించుట అని వాహనదారులు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని వారపు సంత తోపాటు బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి భారీ గుంతలుగా ఏర్పడి వర్షాకాలం కావడంతో వర్షపు నీరు గుంతలలో పేర్కొ పై ఉండడంవల్ల వాహనదారులతోపాటు పాదచారులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు రహదారిపై గుంతలలో నీరు నిల్వ ఉండి ప్రయాణం సాగించడం ఇబ్బందికరంగా ఉంటే మరోవైపు రహదారిపై లారీలు వాహనాలు పార్కింగ్ చేసి ఉండడంతో రహదారి పైనుండి వర్షాకాలం ప్రయాణించడం వర్ణతీతమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రహదారిపై ఓవైపు లారీలు పార్కింగ్ చేసి ఉంటే మరోవైపు గుంతలలో నీరు ఉండడంతో వేగంగా వచ్చిన వాహనాల వల్ల గుంతలలోని నీరు పాఠశాలలకు వెళ్లే విద్యార్థినిలపై మహిళలపై చిల్లడంతో అవమానానికి గురవుతున్నట్లు ఆవేదనతో వాపోతున్నారు వారపు సంత తో పాటు మండల కేంద్రంలోని పలు వాడలకు సంబంధించిన ప్రజలు అదే కాక బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రంకి గర్భిణీలు బాలింతలు టీకాల కోసం వెళ్లాలన్న ఇదే ప్రధాన రహదారి పైనుండి నరకపు అంచుల్లో ప్రయాణం చేస్తున్నామని ఆవేదనతో మొరపెట్టుకుంటున్నారు రాత్రి వేళలో ఆ ప్రదేశంలో విద్యుత్ బల్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు అంటున్నారు అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని రహదారిపై మరమ్మతు చర్యలు చేపట్టి రహదారులపై వాహనాల పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.?

# బ్యాంకు సేవలపై అందరికీ అవగాహన ఉండాలి.

## -ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల సేవలు భేష్.

## -శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతాని నవీన్ కుమార్

కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో మేడిపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతాని నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల పని తీరు భేష్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్ ఇలాంటి కార్యక్రమం తమ కాలేజీలో ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందని విద్యార్థులకు సైబర్ నేరాలు ఇన్సూరెన్స్ ల పట్ల అవగాహన కల్పించడం చాలా మంచి విషయమని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలన్నారు అనంతరం ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు సైబర్ నేరాలు ఇన్సూరెన్స్ లు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జులై 01 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఖాతాలు లేని వారికి జన్ ధన్ ఖాతాలు తెరిపించడం ఖాతాలున్నా





వినియోగంలో లేకపోతే ఈకేవైసీ చేయించడం పీఎంఎస్బివై పీఎంజేజేబివై రూపే కార్డు ఆక్టివేషన్ అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన లాంటి బ్యాంకు పథకాలు ప్రజలు చేరవేయడమని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చెయ్యాలన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ భవాని లెక్చరర్లు లక్ష్మీనారాయణ మహేష్ రంజిత్ సాయి లావణ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## -నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలం లో రివ్యూ నిర్వహించలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన వన్నాల వెంకటరమణ



వరంగల్, జూలై 07(వుదయం జిల్లా ప్రతినిధి) : హైదరాబాద్, నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావును మర్యాద పూర్వకంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారిని శాలువతో సన్మానించారు. గణనీయమైన అనుభవం, విలక్షణ నాయకత్వం కలిగిన రామచందర్ రావు నేతృత్వంలో బీజేపీ తెలంగాణలో మరింత బలపడుతుందని నమ్మకం ఉందని, వారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు కైవసం చేసుకుంటామని, ప్రజల సమస్యల పై వారితో పాటు పోరాడుతమని, వారి వెంట పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొల్లి మాధవి పాల్గొన్నారు.

# దమ్మపేటలో హోటళ్ల తనిఖీ నిర్వహించిన

## -ప్రత్యేక అధికారి బి రవీంద్రారెడ్డి

జూలై 7 దమ్మపేట, (వుదయం ప్రతినిది): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ప్రత్యేక అధికారి బి, రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో హోటల్స్ తనిఖీ నిర్వహించటం జరిగినది. వర్షాకాలం ఉన్నందున శానిటేషన్ గురించి మరియు పరిశుభ్రమైన నూనె వాడకం గురించి, హోటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉ



ండాలని యజమానులకు తెలియజేయడం జరిగింది. గ్రామంలో గల అన్ని హోటళ్లకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



అలంపూర్ జూలై 07 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మాదిగ వాడలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన 39వ వర్ధంతి సందర్భంగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు అనేకమైన సేవ చేశారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు పరచుటకు ముందుండి బడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందేటట్టు కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం యువతని మహనీయుల ఆశ ఆశయాల వైపు మహనీయుల అడుగుజాడల్లో నడిపేటట్టు నాయకత్వం పనిచేయాలని ఆ దిశగా సామాజిక ఉద్యమకారులు ప్రజా సంఘ నాయకులు ఆ దిశగా ఆలోచించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు దండోరా ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోరంట్ల రాణమ్మ, కాంగ్రెస్ నాయకులు దేవేందర్, పీ.ఈటి సుబ్బన్న, అడ్వకేట్ విజయ్ కుమార్, కొండపల్లి కృష్ణ, అశ్వ మారెప్ప, మాచర్ల ప్రకాష్ , బలిగేర ప్రతాప్, సురేందర్, ఐజ ఆటో ప్రసాద్, రాజరత్నం, దన్నాడ సుంకన్న, ఇమ్మానియేల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా ఎడ్ల సత్యనారాయణ



వరంగల్ ఈస్ట్జూలై 07(వుదయం జిల్లా ప్రతినిధి) తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా ఎడ్ల సత్యనారాయణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు తెలిపారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెల్లి పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు సూచించారు. ఈ సందర్భంగా రెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ నా నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి అనునిత్యం సహకరించి ప్రోత్సహించిన రామ సదానందం, వెల్లండి శ్రీనివాస్, సంపత్ రావు, ప్రవీణ్, విజయభాస్కర్ లకు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని రేషన్ డీలర్ల కోసము అహర్నిశలు కృషి చేస్తానని ఎడ్ల సత్యనారాయణ తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ భూములను కాపాడండి ఏజెన్సీ చట్టాలను గౌరవించండి

కాసిపేట జులై 7 (వుదయం విలేకరి) ఏజెన్సీ చట్టాలను గౌరవించి ఏజెన్సీలో ప్రాంతంలో గల ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ తహసిల్దార్ భోజన్న కి ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు ఏజెన్సీ ప్రాంతమైన ముత్యం పల్లి శివారులో గల 102 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని 1/70 చట్టానికి విరుద్ధంగా ఆక్రమించి ఇండ్లు నిర్మించడం ఇతర నిర్మాణ పనులు చేస్తున్నారని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ చట్టానికి విరుద్ధంగా ఇష్ట రాజ్యాంగ ఆక్రమించి అక్రమ కట్టడాలు జరుగుతున్నా మండల అధికారులు చూసి చూడనట్టు వదిలిపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా



అధికారులు మేల్కొని 1/70 చట్టాన్ని ఉపయోగించి అక్రమంగా నిర్మించిన ఇండ్లు గుడు లను కూల్చి వేసి ప్రభుత్వ భూమిని కాపాడి ఆదివాసీల బావి తరాలకు ఉపయోగపడేటట్టు వినియోగించగలరని అధికారులకు విన్నవించారు అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనియెడల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు ఆదివాసి సంఘాల నాయకులు ఆదివాసి మహిళ నాయకురాలు రాధ తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట,జూలై 7(వుదయం ప్రతినిధి) : అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు కార్యక్రమంలో భాగమయ్యారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎఫ్ఓ కే.దావోదర్ రెడ్డి , అశ్వారావుపేట,దమ్మపేట ఎఫ్ఆర్ఓ లు మురళీ ,శ్రీనివాసరావు ,రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తహశీల్దార్ సీహెచ్వీ రామకృష్ణ ,మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్ ,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ నాగరాజు , ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు ,ప్రధానోపాధ్యాయులు పి.హరిత ,ఎన్.కొండలరావు ,భావ్ సింగ్ ,టి.సంగీత ,
సీఐ నాగరాజు రెడ్డి ,అదనపు ఎస్ఐ వీ.రామ్మూర్తి , ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్లిం మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అల్లు అనిత ,తూము సంగీత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.!

**-జులై 9న జరిగే ధర్నాలో కార్మికులు పాల్గొనాలని పిలుపు**



హనుమకొండ, జూలై 07(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికులను యజమానులకు కట్టు బానిసల్లాగా మార్చే ప్రయత్నం చేస్తుందని, ఆ కోడ్ లను రద్దు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఆన్లైన్ లో నమోదు గానీ పేర్లను నమోదు చేయాలని గ్రామ పంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా జిల్లాలో ఏకశిలా పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈరోజు ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో అలాగే హమాలీ కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. కార్మికులను నష్టం చేసే మోడీ విధానాలను నిరసిస్తూ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని తద్వారా మోడీ విధానాలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజు రమేషు నరేష్ కృష్ణ పూలమ్మ పద్మ రమా స్వప్న తదితరులు పాల్గొన్నారు

# మృతిని కుటుంబానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ సహకారం చేసిన పార్టీ .నాయకులు.



జులై 7 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): భూపాలపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలంలోని నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని లో ఆమ్లెట్ విలేజ్ అయిన పంది పంపుల గ్రామం లో 28/06/2025 రోజున పాయిజన్ తీసుకొని మృతి చెందిన గ్రామస్తుడైన అవులు కాపరి నద్దునూరు రవి మృతి చెందాడు వారికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం పార్టీ సభ్యులు పరామర్శించి ఆ కుటుంబానికి ఒక రైస్ బ్యాగ్ సహకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ నాయకులు ధామెర రమేష్ మాట్లాడుతూ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదురైనప్పటికీ వాటన్నిటికీ తట్టుకోని ధైర్యాన్ని కోల్పోకూడదు. ఎవరు కూడా కుటుంబంలోని చోటు చేసుకున్న కల్లోహాలకు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకోకూడదని వారు సూచించారు. అదేవిధంగా వీరి కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం వారికి తోచినంత ఆర్థిక సహాయ సహకారాలు అందించడంతోపాటు వీరికి ఒక ఇందిరమ్మ ఇల్లు కుటుంబంలో అదేవిధంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. పార్టీ సభ్యులు ముక్లోత్ ప్రకాష్ . ఎల్లబోయిన సాగర్ చీపురు శీను, కారం రాకేష్, నరేష్, ముప్పిడి గణేష్, గట్టయ్య, కుంజం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు కార్మిక వర్గంపై పెనుబారం

**-282 జీవో కాపీని దగ్ధం చేసిన సిఐటియు టి యు సి ఐ జిల్లా నాయకులు**



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతున్నట్లు శనివారం జీవో నెంబర్ 282 ను విడుదల చేసింది .దీన్నీ నిరసిస్తూ సిఐటియు టియుసిఐ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం జీ.ఓ. కాపీని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్,టియుసిఐ జిల్లా నాయకులు నర్సింహ మాట్లాడుతూ పని గంటల పెంపు కార్పోరేట్లకే లాభమని ,శ్రామికవర్గం రెక్కల కష్టం ఇంకా పిండుకొని లాభాల పంటలను పండించుకునేందుకే నేడు పాలకులు జీవో నెంబరు 282 తీసుకువచ్చి కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్, కర్ణాటక, తెలంగాణలో పని గంటలు పెంచుతున్నట్లు జీవో లను విడుదల చేయడం చూస్తే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు.నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశమంతా పని గంటలు పెంచేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటల పెంపు 282 జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకులు కెంచె నారాయణ, జి ఓ మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు హనుమంతు , సాయిలు,దయానంద్,ఆశ యూనియన్ నాయకులు శ్రీదేవి, అనురాధ, రమాదేవి, నవనీత, పద్మ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా ఎడ్ల సూర్యనారాయణ



వరంగల్ ఈస్ట్ జూలై 7(వుదయం ప్రతినిధి) తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా సూర్యనారాయణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు తెలిపారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు సూచించారు. ఈ సందర్భంగా ఎడ్ల సూర్యనారాయణ మాట్లాడుతూ నా నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి అనునిత్యం సహకరించి ప్రోత్సహించిన రామ సదానందం, వెల్లండి శ్రీనివాస్, సంపత్ రావు, ప్రవీణ్, విజయభాస్కర్ లకు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని రేషన్ డీలర్ల కోసము అహర్నిశలు కృషి చేస్తానని ఎడ్ల సూర్యనారాయణ తెలిపారు.

# పిచ్చి మొక్కలను తొలగించిన ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది



కాసిపేట జులై 7 (వుదయం విలేకరి) కాసిపేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల పిచ్చి మొక్కలను సోమవారం మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, జూనియర్ సహాయకులు తిరుపతి, అటెండెర్స్ రాజేశ్వరి, గణపతి లు తొలగించారు తమ కార్యాలయం చుట్టూ గల పిచ్చి మొక్కలను తొలగించడం శ్రమ ధనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి.




భూపాలపల్లి జులై 7(వుదయం ప్రతినిధి): బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఛైర్మెన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు రావాలంటే బడిబాట కార్యక్రమం తో పాటుగా ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గత నెలలో కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో భాగంగా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా ఈ విషయం పట్ల ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజులలో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేంతవరకు వివిధ రకాల కార్యక్రమాలతో ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొజ్జ పెల్లి మహర్షి మరియు నాయకులు పుల్ల అశోక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు



కాసిపేట జులై 7 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని ధర్మారావుపేట గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడికి ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని గత చరిత్ర చూసిన ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని ప్రతి పేదవారు ఇందిరమ్మ ఇళ్లు గూడు గా కట్టుకొని నివసిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజమౌళి సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి విలేజ్ జనరల్ సెక్రెటరీ కాటిక వరం ఉడతల రాజయ్య కసాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా తొలగించిన పారిశుద్ధ కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలి

**-సిఐటియు మండల కమిటీ**



జులై 7 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట గ్రామపంచాయతీ ఆఫీసులో ఆకారణంగా తొలగించిన పారిశుధ్య కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు సోమవారం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ తొలగించిన కార్మికులను పనికిలోకి తీసుకునేంతవరకు రిలే దీక్షలు చేపట్టామని బయట వ్యక్తులు గ్రామపంచాయతీ కార్యాలయంలోకి జొరబడటమే గాక విధులు నిర్వహిస్తున్న సీపర్స్ పై దాడి చేసిన ఖండించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులను బాధ్యులను చేస్తూ పనిలో నుండి తొలగించటం ఏమిటని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు విజయలక్ష్మి,యశోద,వెంకటమ్మ, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంది





జయశంకర్ భూపాలపల్లి జులై 07(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు భూపాలపల్లి మండలంలోని భూపాలపల్లి సోమవారం మండల నాలుగవ మహాసభ కార్యక్రమం జరిగింది ఈ మహాసభకు అధ్యక్షువర్గం కొడుదుల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించరు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన కొరిమి రాజ్ కుమార్ ముందుగా రావి నారాయణరెడ్డి భవన్లో పతాకావిష్కరణ చేసి అనంతరం సంతాప తీర్మానాన్ని ఎండి కాజా ప్రవేశపెట్టగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల ధ్యేయంగా కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగకుండా ప్రజల కోసం పని చేయాలని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం బడ భూస్వామ్య పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై అనేక వారాలు మోపుతుందని ధనవంతులకు సబ్సిడీలు రాయితీలు కల్పిస్తూ పేద వల్ల పొట్ట కొడుతున్నారు దేశంలో ప్రజాధనాన్ని లూటీ చేసిన దొంగల వద్ద ఉన్న నల్ల డబ్బును వెలికి తీసి ప్రజలందరికీ పంచుతామని మాయమాటలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కరని అన్నారు ఆపరేషన్ సింధూరి పేరుతో తీవ్రవాదాన్ని నాశనం చేయకుండా కగార్ పేరుతో భారత దేశ అడవి బిడ్డలైన గిరిజన ప్రాంత వాసులను మావోయిస్టుల పేరుతో మన బిడ్డలను మనమే చంపుకునే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇంత దుర్మార్గానికి ఒడిగడుతున్న రాష్ట్రాలు వ్యతిరేకించకుండా ఉండటం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో మోడీ వ్యతిరేక విధానాలను ఎండగట్టకపోవడం చాలా దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరోగ్యారెంటీ అమలును తక్షణం నిర్వహించాలని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల నుండి అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలు ప్రజలే ధ్యేయంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా గెలుపు ఓటములను లెక్కచేయకుండా దేశ ప్రజల కోసం పని చేస్తుందని వారన్నారు. భూపాలపల్లి మండలంలో భీంగనపురం చెరువు ద్వారా చెర్లు కుంటలను నింపి మెట్ట ప్రాంతాలకు వరి ఇతర పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం రైతన్న ఆదుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయని గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు పని చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా బౌల్యంతో ప్రజా ఉద్యమ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ మహాసభ భూపాలపల్లి మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు మహాసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా కమ్యూనిస్టు కార్యకర్తలు పూర్తిస్థాయిలో నిమగ్నమై కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలపెల్లి సతీష్ తాళ్ల వైకుంఠం బోయ రాజయ్య అత్తిలి బాబు బొట్ల రాజయ్య సూడిది రజిత శ్రీ వెన్నెల పుల్యాల పవన్ కళ్యాణ్ ముస్కి రమేష్ రమణాచారి మొగిలి రఘుపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 07(వుదయం ప్రతినిధి) మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు. మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# పొల్టీ సైన్స్ లో గవర్నర్ చేతి మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న బాలబోయిన ప్రవళిక



వరంగల్ ఈస్ట్(వుదయం ప్రతినిధి) జూలై 7 కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో బాలబోయిన ప్రవళిక బిఎస్సి పౌల్ట్రీ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సెలర్ ప్రతాప్ రెడ్డి ల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలోఎగ్జామ్ నేషన్ కంట్రోలర్ రామ్ చంద్రం, కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం విడనాడాలి.

**-దేశాలల్లో జరుగుచున్న యుద్ధాలు నిలిపివేసి శాంతియతంగా మెలగాలి.**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.**

**-మెజార్టీ, మైనార్టీ మతోన్మాదాలు రెండూ దేశానికి ప్రమాదకరమే సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్.**





జులై 7 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సీ పీ ఎమ్ పార్టీ తరపున యూద్దాలు, మెజారిటీ., మైనారిటీ, మతోన్మాదం పైన అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం నిలుపుకునేందుకే ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు సృష్టిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రిన్సిపల్ గా వ్యవహరించిన మండల క్లాసుల్లో భాగంగా మొదటి క్లాసు అంతర్జాతీయ జాతీయ పరిస్థితులను నున్నా నాగేశ్వరరావు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం కోసం, కాన్ సృష్టిస్తున్న యుద్ధ సామాగ్రిని నమ్ముకోవడం కోసమే యుద్ధాలు సృష్టిస్తుందని ఆయన అన్నారు. ఆర్థికంగా అప్పుల్లో కూరుకుపోయిన అమెరికా తిరిగి కోలుకునేందుకు ట్యారీఫుల పేరుతోనే సుంకాలు పెంచుతుందని ఆయన అన్నారు. యుద్దాల వలన పేద ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని, యుద్దాల వలన నష్టపోయేది కేవలం పేద ప్రజలే నని ఈ సందర్భంగా అన్నారు. అందుకే యుద్ధాలను ఆపి శాంతి మార్గంలో చర్చలు జరపాలని ఆయన అన్నారు. ఈ క్లాసుల్లో భాగంగా రెండో పూట క్లాసు మతం- మతోన్మాదం క్లాస్ ను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెజార్టీ, మైనార్టీ రెండూ మతోన్మాదాలు ప్రమాదకరమని ఆయన అన్నారు. రెండిటి పైన ఉద్యమించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మతాల పేరుతో రాజకీయాలు చేస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సిపిఎం పార్టీ మతానికి వ్యతిరేకం కాదని మతోన్మాదానికి వ్యతిరేకమని ఆయన క్లాస్ సందర్భంగా బోధించారు. ఈ క్లాసులలో పార్టీ మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు,బింగి రమేష్,మంగతాయారు, సుగుణమ్మ, పద్మనాభుల సుధాకర్, వశపొంగు. వీరన్న, అంగిరేకుల నరసయ్య, కొత్తపల్లి వెంకన్న,కొలిచలం స్వామి, నీరుసుల వెంకటేష్, కోడి లింగయ్య పల్లి రమేష్, వరుణ్ కొమ్ము నాగేశ్వరరావు, లింగస్వామి సురేష్, ఉపేందర్ రెడ్డి, పప్పుల ప్రసాద్ తో పాటుగా మరో వంద మంది పాల్గొన్నారు.

# డాక్టర్ మడికొండక శ్రీను కు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో పి.హెచ్.డి డాక్టరేట్ పట్టా.



పరకాల జులై 7 (వుదయం ప్రతినిధి): కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో డాక్టర్.మడికొండ శ్రీనుకి ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో పి.హెచ్.డి డాక్టరేట్ పట్టా ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కాకతీయ యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ వైస్ ఛాన్సెలర్ ప్రతాప్ రెడ్డి , ఎగ్జామ్ నేషన్ కంట్రోలర్ రామ్ చంద్రం, మరియు కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులకు 3 గోల్డ్ మెడల్స్



సత్తుపల్లి జులై 7 (వుదయం ప్రతి నిధి) వరంగల్ లో నిర్వహించబడిన కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం లో నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎంఎస్సీ కెమిస్ట్రీలో మూడు గోల్డ్ మెడల్స్ మరియు బిఎస్సి లో నాలుగు గోల్డ్ మెడల్స్ మొత్తం ఏడు గోల్డ్ మెడల్స్ సాధించి గవర్నర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 49 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 473 కళాశాలలలో మరే కాలేజీ సాధించలేని విధంగా 7 గోల్డ్ మెడల్స్ ను సాధించిన ఏకైక కళాశాల నవభారత్ అని చైర్మన్ గాదె నర్సింహారెడ్డి తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు కూడా క్రమశిక్షనతో శ్రమించి తగిన ప్రతిభ కనబరచాలని కళాశాల కరస్పాండెంట్ జీవి లింగారెడ్డి కోరారు. ఇంతటి విజయాన్ని సాధించినటువంటి వీరిని ప్రిన్సిపల్,యాజమాన్యం,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అభినందించారు.

# ప్రాథమిక పాఠశాలలకు పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలి.

**-టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి డిమాండ్.**



పరకాల జులై 7 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నడికుడ మండలంలోని కౌకొండ ,చర్లపల్లి , ర్లాపూర్,కంఠాత్మకూర్, నడికుడ,వరికోల్, చౌటపర్తి తదితర ఉన్నత ,ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశాలలో ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ల కొరకు డిఎడ్ మరియు బి.ఎడ్ చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులందరినీ అర్హులుగా పరిగణించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక తరగతులను అనుసంధానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ను వెంటనే సవరించి, 50 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ గారు మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం 20 శాతం నిధులను కేటాయించాలని కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల పేరుతో 30 వేల ప్రభుత్వ పాఠశాల లను నిర్లక్ష్యం చేయడం తగదని ప్రభుత్వానికి సూచించారు. పాఠశాలల్లోని రెండు శాతం ఉపాధ్యాయులను పర్యవేక్షణకు తీసుకోవాలనే ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశాలలో టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు విక్రమ్ ,శివకుమార్ ,శ్రీనివాస్ ,సత్యపాల్ ,సుభాని, శంకర్ ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10 గంటల పని దినాలను వెంటనే రద్దు చేయాలి

**-జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి**

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**



నాగర్ కర్నూల్ జూలై 07 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ఆధారంగా కార్మికుల పనిగంటలు 10 గంటలకు పెంచడాన్ని నిరసిస్తూ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాంధీ పార్క్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యవస్థను విచ్చిన్నం చేయడానికి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అందులో భాగంగా కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచడం అంటే బడా పెట్టుబడి కార్పొరేట్లకు మేలు చేయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ దేశంలో బడా పెట్టుబడిదారు కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధంగా పన్నులలో రాయితీలు తగ్గిస్తూ వారికి మేలు చేయడానికి పూనుకున్నారని వారు అన్నారు. 1886 సంవత్సరం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న 8 పని గంటల పని దినాన్ని 75 ఏళ్ల స్వాతంత్ర అనంతరం కార్మికుల కష్టాన్ని కాల రాసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం హేయమైన చర్య అని వారు అన్నారు. అందులో భాగంగా 10 గంటల పని దినాన్ని చట్టబద్ధత చేస్తూ గుజరాత్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవడం మోడీ అనుసరించిన విధానాలే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దీని అమలు చేయడం అంటే మోడీ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పయనిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి 10 గంటల పని దినాలను వెంటనే తగ్గించాలని జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం జూలై 9 దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వాజిల్లా కార్యదర్శి కే గీత కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు బ్రహ్మం కృష్ణయ్య వెంకటస్వామి బాలస్వామి సురేష్ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి..

**-నార్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య.**



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నార్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు,బూత్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో స్థానిక నూతన గ్రామపంచాయతీ వద్ద ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య మాట్లాడుతూ..గడిల పాలన అంతం చేసి ప్రజా పాలన తెచ్చుకొని సంవత్సరం మీద ఏడు నెలలు కావస్తుంది, గౌరవ ముఖ్యం మంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారద్యం లో ఇప్పటి వరకు అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంజరిగింది.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది, గ్రామం లో సీసీ రోడ్లు కానీ,కార్పొరేషన్ లోన్స్, ఇందిరామ్మా ఇండ్లు,రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,200%జూ% యూనిట్ల ఉచిత విద్యుత్. 500గ్యాస్ సీలెండరు, మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళకు వడ్డీ లేని రుణాలు, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, ఆరోగ్య శ్రీ,10 లక్షలు, పాఠశాల్లో అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులు,సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి,లాంటి అనేక పథకాలు సంక్షేమం మా నార్లపూర్ గ్రామం లో కొనసాగుతున్నాయి,గత బి ఆర్ ఎస్ పార్టీ అనేక వాగ్దాన్లు ఇచ్చి ప్రజలను మోసం చేస్తే ప్రజలు వారికీ సరైన బుద్ధి చెప్పారు.మూడో సారి అందళం ఎక్కిన బీజేపీ సంవత్సరానీకి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని జనధన్ ఖాతాలు తెరుచుకోండి ధన్ ధన్ 15 లక్షలు ఒక్కొక్కరికి ఎస్తాం అని ప్రజలను మోసం చేయండం. నిత్య అవసరాల సరుకులు రేట్లు ఆకాశానికి తాకుతూన్నాయి అని పేద ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ రాజ్యాంగనికి వ్యతిరేకంగా వారి పాలన కొనసాగిస్తూ మతం పేరుతో కులం పేరు తో రాజకీయం చేస్తున్న బీజేపీ నీ గద్దె దింపాలని అన్నారు. రాహుల్ గాంధీ నీ ప్రధాని చేసుకోవాలి అంతే కాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థినీ కలిసి కట్టుగా గెలిపించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు

# ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం



లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్,అడ్వైసరీ బోర్డు మెంబర్ సూరంపల్లి రాధాకృష్ణ

నాగర్ కర్నూల్ జూలై 07 (వుదయం ప్రతినిధి) ఆరోగ్యం పట్ల సరియైన జాగ్రతలు తీసుకుని ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ అన్నారు. లయన్స్ సేవా వారోత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధుమేహ వ్యాధి పరీక్ష శిబిరాన్ని అయన ప్రారంభించారు. కరోనా అనంతరం చాలా సంఖ్యలో ఆకస్మాతుగా అనారోగ్యం బారిన పడుతున్నారని, ప్రతీ రోజు నడక, వ్యాయామం తో పాటు సరైన ఆహారం తీసుకుంటూ, తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆనందకరమైన జీవితం గడపాలని అన్నారు. లయన్స్ మాజీ అధ్యక్షులు లక్మి నరసింహ గౌడ్, సత్య సాయి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కిషోర్ వాకింగ్ గు వచ్చిన సుమారు 200 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి సురేష్ కుమార్, డిస్ట్రిక్ట్ మెంబర్ షిప్ కో ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, డిస్ట్రిక్ట్ జాయింట్ కాబినెట్ సెక్రటరీ రాజవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రామ కృష్ణా రెడ్డి లు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 07(వుదయం ప్రతినిధి) ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టి ఎస్ ఎం ఐ డి సి, ఇరిగేషన్ పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, భూగర్భ జల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-జేఏసీ నాయకుల పిలుపు**

**-జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో గెట్ మీటింగ్.**



భద్రాద్రి కొత్తగూడెం జులై 07 (వుదయం ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ , ఐఎన్టియూసి , సిఐటియు , టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి , సెంట్రల్ కమిటీ మెంబర్ జి. వీరస్వామి , బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , సముద్రాల సుధాకర్ , సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , నరసింహారావు , టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్ , అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి , విభజించి , కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు , వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని , సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం ముగింపు ధన్యవాదాలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు ధార భీమయ్య , భరణి , ప్రసాద్ లు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ , ఏఐటీయూసీ , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్



నారాయణపేట టౌన్ జులై 7(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఇందిరమ్మ మోడల్ హౌస్ లను సోమవారం పరిశీలించారు. హౌసింగ్ పిడి శంకర్ ఆధ్వర్యంలో ఆయన ఈ ఇళ్లను పరిశీలించారు. కాగా ఇందిరమ్మ ఇళ్లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంతమందికి నిధులు మంజూరు చేశారు, ఎన్ని ఇందిరమ్మ ఇళ్ల పనులు జరుగుతున్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ పీడీ శంకర్ ట్రైనిక్ కలెక్టర్ తో మాట్లాడుతూ 5లక్షల రూపాయలు నాలుగు విడతలుగా మంజూరి చేశామని దాదాపు జిల్లా మొత్తంలో 5223 ఇల్లు మంజూరి అయ్యాయని వాటిలో ప్రస్తుతం 153 మందికి లక్ష రూపాయల చొప్పున మంజూరు చేసినట్లు ఆయన శిక్షణ కలెక్టర్ కు వివరించారు. కాగా బేస్మెంట్ లెవల్ రూఫ్ లెవెల్ నిధులు లబ్ధిదారులకు మంజూరి కానున్నట్లు ఆయన వివరించారు. ఆయనతోపాటు హౌసింగ్ సిబ్బంది కాకర్ల భీమయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

# సంతాపసభలో పాల్గొన్న డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల జులై 7 (వుదయం ప్రతినిధి ):పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి సంతాప సభను వరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన స్వేరో పలకరింపు,సంతాప సభలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. మొదటగా పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్నాయకులు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్




# భవిష్యత్తులో మరింత తగ్గనున్న


## బంగారం ధరలు..!



భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన బంగారం నిల్వలను 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉంచుకుంది. బంగారం ధర తగ్గుదల, వివిధ మార్కెట్ విశ్లేషణల ఆధారంగా కొత్త బంగారం కొనుగోళ్లు లేవు. ప్రపంచ రాజకీయ పరిస్థితులు, వడ్డీ రేటు తగ్గుదల అంచనాల కారణంగా బంగారం ధర మరింత తగ్గుతుందని ఆర్బీఐ భావిస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న బంగారు నిల్వలను అలాగే కొనసాగించింది. బంగారం ధర తగ్గుదల కారణంగా కొత్తగా బంగారం కొనకూడదనే వ్యూహాన్ని అనుసరించింది. ప్రపంచ వాణిజ్యం, రాజకీయ అస్థిరత కారణంగా ఐదు సంవత్సరాలలో బంగారం ధరలు 80 శాతం పెరిగాయి. ఇటీవలి డేటా ప్రకారం.. ఈ సంవత్సరం మార్చి చివరి నుండి మే చివరి వరకు ఆర్‌బిఐ బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉన్నాయి. ఇది ఒక సంవత్సరంలో కొనుగోళ్లు లేకుండా అత్యంత పొడిగించిన కాలాన్ని సూచిస్తుంది. గతంలో 2023 అక్టోబర్–డిసెంబర్ మధ్య కాలంలో కొనుగోళు నిలిపివేసింది. ఆ కాలంలో ఆర్బీఐ వద్ద 804 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వ ఉంది. వివిధ మార్కెట్ల విశ్లేషణ తర్వాత ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. సిటీ, ఫిచ్ పరిశోధన విభాగం, మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్, ICICI బ్యాంక్ ధరల అంచనాలు ట్రాయ్ ఔన్సుకు 3,445 డాలర్ల నుండి తగ్గుదలని సూచిస్తున్నాయి. ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతలలో సంభావ్య తగ్గింపు, US ఫెడరల్ రిజర్వ్ ద్వారా అంచనా వేసిన వడ్డీ రేటు తగ్గింపులను పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బంగారం ధర మరింత తగ్గుతుందనే అంచనాతో ఆర్బీఐ ప్రస్తుతం బంగారం కొనుగోలు చేయకూడదని భావిస్తోంది. జూన్ మధ్యలో నిర్వహించిన వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (WGC) సర్వే ప్రకారం.. సెంట్రల్ బ్యాంకర్లు బంగారం పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. దాదాపు సగం కేంద్ర బ్యాంకుల స్పందనలను కలిగి ఉన్న ఈ అధ్యయనంలో.. 95 శాతం మంది పాల్గొనేవారు ప్రపంచ సావరిన్ రిజర్వ్ మేనేజర్లు రాబోయే 12 నెలల్లో తమ బంగారు నిల్వలను విస్తరిస్తారని అంచనా వేస్తున్నారని సూచించింది. “సంక్షోభ సమయాల్లో బంగారం పనితీరు, ప్రభావవంతమైన పోర్ట్‌ఫోలియో డైవర్సిఫైయర్‌గా దాని ఉపయోగం, దీర్ఘకాలిక విలువ నిల్వగా దాని పాత్ర కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కలిగి ఉండటానికి మొదటి మూడు అత్యంత సంబంధిత కారణాలు” అని WGC సర్వేకు ప్రతివాదులు ఫైనాన్షియల్ డైలీ నివేదిక ప్రకారం తెలిపారు.

WGC ‘ట్రెండ్స్ ఇన్ రిజర్వ్ మేనేజ్‌మెంట్ 2024’ సర్వే రిజర్వ్ మేనేజర్లు భౌగోళిక రాజకీయ పెరుగుదలను తమ ప్రాథమిక ఆందోళనగా భావిస్తున్నారని హైలైట్ చేసింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘర్షణలు ఆంక్షలకు నిల్వలు గురయ్యే అవకాశం ఉందని దృష్టిని ఆకర్షించాయి. ఇది విదేశీ ఆస్తులను యాక్సెస్ చేయడం, ఉపయోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఈ సందర్భంలో రిజర్వ్ మేనేజర్లు బంగారాన్ని తమ అత్యంత సురక్షితమైన పెట్టుబడి ప్రత్యామ్నాయంగా భావిస్తారు. “ప్రపంచవ్యాప్తంగా ఉన్న రిజర్వ్ మేనేజర్లు తమ హోల్డింగ్‌లను ప్రత్యేక వర్గాలుగా కేటాయిస్తారు, వీటిలో తక్షణ అవసరాల కోసం లిక్విడిటీ ట్రాన్చే, మెరుగైన రాబడిని ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించిన పెట్టుబడి ట్రాన్చే ఉన్నాయి” అని సెంట్రల్ బ్యాంక్ ఇటీవలి వార్షిక నివేదికలో పేర్కొంది. ఆర్బీఐ తాజా వార్షిక నివేదిక ప్రకారం.. నికర విదేశీ ఆస్తులలో బంగారం నిష్పత్తి మార్చి 2025 చివరి నాటికి 12 శాతం పెరిగింది.

# ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ స్థానం?




దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరన్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు.అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక మ్యాగజైన్ ఫోర్బ్స్ జూలై 2025 నెలకు ప్రపంచ అత్యంత ధనవంతుల జాబితాను విడుదల చేసింది. దీనిలో ముఖేష్ అంబానీ ఈసారి కూడా దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం సంపద 116 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 9.5 లక్షల కోట్లతో ఆయన ఆసియాలో అత్యంత ధనవంతుడు. ఈ ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ తర్వాత దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 67 బిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో కొన్ని హెచ్చుతగ్గులు ఖచ్చితంగా ర్యాంకింగ్‌ను మార్చాయి. కానీ అతను దేశంలో రెండవ ధనవంతుడు. అతని వ్యాపారం మౌలిక సదుపాయాల నుండి పోర్టులు, పవర్ వరకు ఉంటుంది. ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో మూడవ స్థానంలో టెక్నాలజీ రంగంలో ప్రసిద్ధ వ్యక్తి, HCL వ్యవస్థాపకుడు శివ్ నాడార్ ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం అతని మొత్తం సంపద $38 బిలియన్లుగా అంచనా వేశారు.

దీని తరువాత నాల్గవ స్థానంలో సావిత్రి జింగ్, ఆమె కుటుంబం ఉన్నారు. వీరి సంపద $37.3 బిలియన్లుగా నివేదించింది. దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరస్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు. లక్ష్మీ మిట్టల్ 18.7 బిలియన్ డాలర్లతో ఎనిమిదవ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో డిమార్ట్‌కు చెందిన రాధాకిషన్ దమాని తొమ్మిదవ స్థానంలో ఉన్నారు. అతని సంపద $18.3 బిలియన్లుగా అంచనా. ఆర్సెలర్ మిట్టల్‌కు చెందిన కుష్‌పాల్ సింగ్ పదవ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న మొదటి బిలియనీర్ బారన్ కుష్‌పాల్ సింగ్. డిఎల్ఎఫ్‌కు ఎమిరేట్స్ చైర్మన్ కుష్‌పాల్ సింగ్.

# ఇందులో ఇన్వెస్ట్ చేస్తే రెట్టింపు ఆదాయం..

మంచి ఆదాయం పొందేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ చాలా ఉన్నాయి. అయితే పోస్ట్ ఆఫీస్‌లో తక్కువ సమయంలో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ కూడా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ డబ్బు సురక్షితంగా ఉండాలని, దానిపై మంచి లాభం కూడా పొందాలని కోరుకుంటారు. మీరు కూడా మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా కొంతకాలం తర్వాత రెట్టింపు అయ్యే పథకం కోసం చూస్తున్నట్లయితే, పోస్టాఫీసు ప్రత్యేక పథకం కిసాన్ వికాస్ పత్ర. ఇది ప్రభుత్వం నిర్వహిస్తున్న పొదుపు పథకం. దీనిలో మీ డబ్బు నిర్ణీత సమయంలో రెట్టింపు అవుతుంది. కిసాన్ వికాస్ పత్ర అనేది పోస్టాఫీసు ప్రభుత్వ పథకం. ఇది పెట్టుబడిదారుల డబ్బు రెట్టింపు అవుతుందని హామీ ఇస్తుంది. మీరు ఈ రోజు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే మీ పెట్టుబడి 115 నెలల్లో (9 సంవత్సరాల 7 నెలలు) రెట్టింపు అవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే, దీనిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు ఈ పథకంలో కేవలం రూ. 1000తో పెట్టుబడి




పెట్టడం ప్రారంభించవచ్చు. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. అంటే, మీరు మీకు కావలసినంత డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. కిసాన్ వికాస్ పత్ర పథకంలో మీకు వార్షిక ప్రాతిపదికన 7.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 115 నెలలు. అంటే, మీరు దీనిలో డబ్బు పెట్టుబడి పెడితే ఈ కాలం తర్వాత మీ డబ్బు మీకు రెట్టింపుగా తిరిగి వస్తుంది. ఉదాహరణకు, మీరు రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 2 లక్షలు వస్తాయి. అదేవిధంగా, మీరు రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 10 లక్షలు వస్తాయి. చాలా కాలం పాటు సురక్షితమైన పెట్టుబడిని కోరుకునే వారికి ఈ పథకం ప్రత్యేకమైనది. ఈ పథకం మరో ప్రత్యేకత ఏమిటంటే మీరు మీ పిల్లల కోసం కూడా దీనిలో పెట్టుబడి పెట్టవచ్చు. మీ బిడ్డకు 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే, మీరు వారి పేరు మీద కిసాన్ వికాస్ పత్ర అకౌంట్‌ను కూడా తెరవవచ్చు. పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయడానికి ఇది మంచి మార్గమనే చెప్పాలి. ఈ పథకంలోని డబ్బు పూర్తిగా సురక్షితం. ఎందుకంటే ఇది ప్రభుత్వ హామీతో వస్తుంది. మీరు మీ సమీప పోస్టాఫీసుకు వెళ్లడం ద్వారా ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం సులభంగా ప్రారంభించవచ్చు. మీరు చిన్న మొత్తంతో ప్రారంభించినా లేదా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినా ఈ పథకం మీకు సరైనది. కిసాన్ వికాస్ పత్రలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం చాలా సులభం. మీరు మీ దగ్గరలోని పోస్టాఫీసుకు వెళ్లాలి. అక్కడ మీరు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు వంటి కొన్ని ముఖ్యమైన పత్రాలను సమర్పించాలి. దీని తర్వాత మీరు రూ. 1000 నుండి ఏదైనా మొత్తాన్ని పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి పెట్టిన తర్వాత మీకు ఒక సర్టిఫికేట్ లభిస్తుంది. అది మీ పెట్టుబడికి రుజువుగా ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత మీరు మీ డబ్బును సులభంగా ఉపసంహరించుకోవచ్చు.

# బ్రిక్స్ దేశాలపై ట్రంప్ కన్నెర్ర..


## తోక జాడిస్తే సుంకాల దండయాత్రే..

ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచాక గ్లోబల్ ట్రేడ్ వార్ మొదలయ్యింది. భారత్–అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్‌పై ఉత్కంఠ నెలకొంది. 12 నుంచి సుంకాలు అమలు చేయబోతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. భారత్‌పై 26 శాతం దిగుమతి సుంకాలు ప్రకటించారు ట్రంప్. బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం సుంకాలు ఉంటాయని తెలిపారు.ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచాక గ్లోబల్ ట్రేడ్ వార్ మొదలయ్యింది. భారత్–అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్‌పై ఉత్కంఠ నెలకొంది. 12 నుంచి సుంకాలు అమలు చేయబోతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. భారత్‌పై 26 శాతం దిగుమతి సుంకాలు ప్రకటించారు ట్రంప్. బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం సుంకాలు ఉంటాయని తెలిపారు. బ్రిక్స్‌లో సభ్య దేశమైన భారత్‌పైనా సుంకాల భారం పడనుంది. అయితే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరితే సుంకాలు తగ్గే అవకాశం ఉంది. భారత్‌పై సగటు టారిఫ్ దాదాపు 10శాతం ఉండే ఛాన్స్ ఉంది. ఎల్లుండితో 90 రోజుల టారిఫ్ విరామ సమయం ముగుస్తుంది. ఎవరినీ వదిలేది లేదంటున్నారు ట్రంప్. ప్రతీకార సుంకాలు అమలుచేసే సమయం ఆసన్నమైందంటున్నారు. ఇప్పటికే 12దేశాలకు టారిఫ్ లెటర్లు పంపించారు. బ్రిక్స్ దేశాలకు అదనంగా పదిశాతం వడ్డిస్తానంటున్నారు. ఈ సమయంలో భారత్ విషయంలో ట్రంప్ వైఖరి ఎలా ఉంటుందోనని వ్యాపారవర్గాలు ఉత్కంఠగా చూస్తున్నాయి. బ్రిక్స్‌లో భారత్ సభ్యదేశం కావటం, రియో డిక్లరేషన్‌కి మన దేశం కూడా మద్దతివ్వటంతో ట్రంప్ మనపైనా కత్తికట్టేలా ఉన్నారు. ఏప్రిల్‌లో 10 శాతం బేస్ టారిఫ్ రేటుతో చాలా దేశాలకు అదనపు టారిఫ్‌లను ప్రకటించారు. కొన్ని దేశాలపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే చర్చలకు సమయం ఇవ్వడానికి 10 శాతం బేస్ కంటే ఎక్కువగా ఉన్న అన్ని సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేశారు. జూలై9తో ఈ గడువు ముగుస్తుండటం, బ్రిక్స్ దేశాలు అమెరికా సుంకాలను తప్పుపట్టటంతో.. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ పంతంమీదున్నారు.బ్రిక్స్ సదస్సు వేళ ట్రంప్ వార్నింగ్ కలకలం రేపుతోంది. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ట్రంప్ కామెంట్స్ సంచలనంగా మారాయి. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు ట్రంప్. ‘అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు’ అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర



సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలనంగా మారింది. వాణిజ్య ఒప్పందంకోసం కొన్నాళ్లుగా అమెరికాతో చర్చిస్తున్నారు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్. ట్రేడ్ డీల్ కుదిరితే డెయిరీ, వ్యవసాయరంగాలకు మినహాయింపులు ఉండొచ్చని అంచనావేస్తున్నారు. అయితే బట్టలు, చెప్పులు, లెదర్, స్టీల్, మెడిసన్, అల్యూమినియం, శ్రమ ఆధారిత ఎగుమతులపై టారిఫ్‌లు తగ్గించాలని భారత్ కోరుతోంది. భారత్‌పై సుంకాలభారం విషయంలో ట్రంప్ కాస్త తగ్గుతారో.. తగ్గేదే లేదంటారో చూడాలి మరి.

# స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు..




దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటి పైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రొనాట్ ఎల్ఎన్‌జీ, ట్రెంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి

. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.

# జాతీయం – అంతర్జాతీయం

## వక్ఫ్ నిబంధనలు నోటిఫై
### తీర్పు రిజర్వ్‌లో ఉన్నా పట్టించుకోని కేంద్రం

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 చెల్లుబాటును సవాలు చేస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ముందు ఇప్పటికే పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సంబంధించి న్యాయస్థానం తన తీర్పును ఇప్పటికే రిజర్వ్‌లో ఉంచింది. అయితే, మోడీ సర్కారు మాత్రం ఇదేమీ పట్టించుకోకుండా వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన పోర్టల్, డేటాబేస్ నిర్వహణ, ఆస్తుల గణాంకాల నమోదు, వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ విధానం, ఆడిట్ నిర్వహణను నిర్దేశించే నియమాలను కేంద్రం నోటిఫై చేసింది. ఏకీకృత వక్ఫ్ నిర్వహణ, సాధికారికత, సామర్థ్య పెంపుదల, అభివృద్ధి నియమాలు (ఉమీద్) – 2025 అనే పేరుతో రూపొందించిన ఈ నిబంధనల్ని ప్రకటించింది. వక్ఫ్ సవరణ చట్టం 2025 ఆధారంగా రూపొందించిన సెక్షన్ 108బి నిబంధన కింద ఈ నియమాలను రూపొందించారు. ఈ నియమాల ప్రకారం అన్ని రాష్ట్రాల వక్ఫ్ వివరాలను నమోదు చేసేందుకు ఒక పోర్టల్‌ను, డేటాబేస్‌ను ఏర్పాటు చేస్తారు. వక్ఫ్ ఆస్తుల వివరాలను ఇందులో అప్‌లోడ్ చేస్తారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 48 కింద ఔకాఫ్ నిర్వహణ రిజిస్టరును, సంబంధిత వక్ఫ్ ముతవల్లి సమర్పించిన లెక్కలను కూడా పోర్టల్‌లో పొందుపరుస్తారు. కేంద్ర మైనారిటీల శాఖలో వక్ఫ్ విభాగానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న జాయింట్ సెక్రెటరీ ఈ పోర్టల్ పర్యవేక్షణ, నియంత్రణలకు బాధ్యత వహిస్తారని నోటిఫై చేసిన నిబంధనలు పేర్కొంటున్నాయి. అలాగే, అన్ని రాష్ట్రాలూ జాయింట్ సెక్రెటరీ స్థాయి కంటే తక్కువ కాని అధికారిని నోడల్ అధికారిగా నియమించాలి. కేంద్రంతో సంప్రదించి కేంద్రీకృత మద్దతు యూనిట్‌ను ఏర్పాటు చేయాలి.

## ఢిల్లీ సీఎం విలాసాలకు ప్రజాధనం

న్యూఢిల్లీ: నాడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసాన్ని ఆధునీకరించడంపై విమర్శలు గుప్పించిన బీజేపీ కపటత్వం బయటపడింది. నేడు ఆ పార్టీకి చెందిన ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా అధికారిక నివాసంలో విలాసవంతమైన ఆధునీకరణ పనులు చేయడానికి నిర్ణయించింది. 24 ఏసీలు, ఖరీదైన టీవీలు, షాండ్లియర్లు, గోడ ప్రకాశం ఫిక్చర్లు, ఇతర విద్యుత్ ఉపకరణాలతో ఆధునీకరించుకునేందుకు సిద్ధమయింది. రేఖ గుప్తా కొత్త అధికారిక నివాసమైన రాజ్ నివాస్ మార్గ్‌లోని బంగ్లా నంబర్ 1ను ఆధునీకరించేందుకు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) జూలై 15 లోపు పనులు ప్రారంభిస్తుందని ఆ సంస్థ జారీ చేసిన టెండర్ నోటీసులో తెలిపింది.

మొదటి దశలో విద్యుత్ పరికరాలను మార్చడం, పెంచడం వంటి పనులుంటాయి. బంగ్లాకు సంబంధించిన ఇతర సివిల్ పనులు, పక్కనే ఉన్న ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌కు మార్పులు చేపట్టనున్నట్టు పీడబ్ల్యూడీ అధికారులు తెలిపారు. ఇటీవల జారీ చేసిన టెండర్ ప్రకారం ప్రతిపాదితాల్లో 10 ఫ్లడ్ లైట్లు, షాండ్లియర్లు, వాల్ ఇల్యూమినేషన్ ఫిక్చర్‌లు, ఎలక్ట్రిక్ చిమ్నీలు ఉన్నాయి. 80 లైట్ పాయింట్లు, ఫ్యాన్ పాయింట్లు, ఎగ్జాస్ట్‌లు, ఇతర విభాగాలను పూర్తిగా రీవైరింగ్ చేయాల్సి ఉంటుందని పీడబ్ల్యూడీ అధికారి తెలిపారు. 23 ప్రీమియం ఎనర్జీ ఎఫిషియన్సీ సీలింగ్ ఫ్యాన్‌లు, 16 వాల్ ఫ్యాన్‌లు, రెండు టన్నుల సామర్థ్యమున్న 24 ఎయిర్ కండిషనర్లు ఏర్పాటు చేస్తారు. ఎయిర్ కండిషనింగ్‌కు మాత్రమే దాదాపు రూ.11,11,342 ఖర్చవుతుందని పీడబ్ల్యూడీ టెండర్‌లో స్పష్టమవుతోంది. ప్రకాశం కోసం బంగ్లాకు 115 సెట్ల దీపాలు, వాల్ లైటర్లు, హ్యాంగింగ్ లైట్లు, మూడు పెద్ద షాండ్లియర్లు ఏర్పాటు చేయనున్నారు. వీటికి టెండర్ ప్రకారం రూ. 6,03,939 ఖర్చవుతుంది. జనరల్ హాల్ ప్రాంతంలోని నికెల్ ఫినిష్‌లో 16 రౌండ్ పెద్ద ఫ్లష్– సీలింగ్ లైట్ యూనిట్లు, ఏడు ఇత్తడి సీలింగ్ లాంతర్లను, ఎనిమిది ఇత్తడి, గాజు లాంతరు గోడ లైట్లను ఏర్పాటు చేస్తారు.

## బీహార్‌లో ఎస్ఐఆర్‌పై వెనక్కి తగ్గిన ఈసీ




పాట్నా : బీహార్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ఎన్నికల కమిషన్ వెనక్కి తగ్గింది. ఎలాంటి తప్పనిసరి పత్రాలను సమర్పించకపోయినా ఓటర్ల జాబితాలో పేరును ధ్రువీకరించుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని స్థానిక వార్తా పత్రికల్లోనూ ఆదివారం మొదటి పేజీలో భారీ ప్రకటనను ఈసీ ప్రచురించింది. 'ఓటర్లు అవసరమైన పత్రాలను అందిస్తే.. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) దరఖాస్తును ప్రాసెస్ చేయడం సులభతరం అవుతుంది. ఒకవేళ మీరు (ఓటర్లు) అవసరమైన పత్రాలను అందించలేకపోతే ఈఆర్ఓ నిర్వహించే స్థానిక దర్యాప్తు ద్వారా లేదా.. ఇతర డాక్యుమెంట్లు ఆధారంగా ఓటర్ల జాబితాలో పేర్లపై నిర్ణయం తీసుకుంటాం' అని ప్రకటనలో తెలిపింది. ప్రతిపక్షాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తున్న తరువాత ఈసీ ఇలాంటి నిర్ణయం తీసుకుంది.

ఆదివారం ప్రచురించిన ప్రకటనలో ముందు లైన్‌లో బీఎల్ఓ నుంచి ఒనుమరేషన్ ఫారంలు అందుకున్న ఓటర్లు వీలైనంత తర్వగా ఫారంను పూరించి, అవసరమైన పత్రాలు, ఫోటో జత చేసి బీఎల్ఓకు అందచేయాలని కోరింది. తరువాత లైన్‌లో అవసరమైన పత్రాలు, ఫోటో అందుబాటులో లేకపోతే, ఫారంను పూరించి బీఎల్ఓకు అందచేయండి అని తెలిపింది.

## థాక్రే సోదరుల ఐక్య గర్జన
### 20ఏళ్ల తరువాత ఒకే వేదికపై ఉద్ధవ్,



ముంబై : విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే లు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మ హారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ శనివారం ముంబై వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ ' కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన నేత రాజ్ థాక్రేలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ థాక్రే మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువు కోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోడీ ప్రభు త్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండి పడ్డారు. దక్షిణ భారత దేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియం లో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా త మ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిం దీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## అధికారిక బంగ్లా ఖాళీ చేయని మాజీ సిజెఐ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌ను వెంటనే అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయించాలని సుప్రీంకోర్టు కేంద్రానికి తాఖీదు పంపించింది. ఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధికారిక నివాసం ఉంటుంది. ప్రస్తుత సిజెఐ ఈ నివాసంలో ఉండాలి. అయితే చంద్రచూడ్ ఇప్పుడు మాజీ సిజెఐ అయినప్పటికీ , ఇందులోనే కొనసాగడాన్ని సుప్రీంకోర్టు అధికారిక యంత్రాంగం తప్పుపట్టింది. ఆయన తనకు ఉండే నివాస గడువును మించి అక్కడనే ఉండటాన్ని తాము గుర్తించామని, ఖాళీ చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వ సంబంధిత విభాగంపైనే ఉందని రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఖాళీ చేయించాలనే విషయాన్ని సుప్రీంకోర్టు తమ లేఖలో కేంద్రానికి తెలిపింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖకు సుప్రీంకోర్టు లేఖ పంపించడం ఇప్పుడు అసాదారణం అయింది. చీఫ్ జస్టిస్ అధికారిక నివాసంగా బంగళా నెంబరు 5, కృష్ణ మీనన్ మార్గ్ ఉంటుందనే విషయాన్ని మంత్రిత్వశాఖ గుర్తించాల్సి ఉంటుందని లేఖలో తెలిపారు. ఇక ఎటువంటి జాప్యం లేకుండా మాజీ సిజెఐ ఈ నివాసం నుంచి వెళ్లిపోయ్యేలా చూడాలని మంత్రిత్వశాఖకు సూచించారు. ఏ సిజెఐ అయినా పదవీ బాధ్యతల నుంచి వైదొలిగిన తరువాత గరిష్టంగా ఆరు నెల లు తమ బంగళాలో ఉండటానికి వీలుంటుందని నిబంధనలు చెపుతున్న విషయా న్ని మంత్రిత్వశాఖ గుర్తుంచుకుని ,తగు విధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



## ప్రజల ముందుకు అయతొల్లా ఖమేనీ

ఇజ్రాయిల్‌తో 12 రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత తొలిసారిగా ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో ఓ మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. 85 సంవత్సరాల ఖమేనీ ప్రభుత్వ మీడియాలో ప్రసార మైన వీడియోలో కన్పించారు. షియా ముస్లింలకు పవిత్ర దినమైన అషురా సందర్భంగా ఓ మసీదులో జరిగిన కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈ కార్యక్రమానికి కొంతమంది షియాలు కూడా హాజరయ్యారు. హర్షధ్వానాలు చేస్తున్న ప్రజలకు ఖమేనీ చేతులు, తల ఊపుతూ అభివాదం చేయడం వీడియోలో కన్పించింది. సెంట్రల్ టెహ్రాన్‌లోని ఇమాం ఖమేనీ మసీదులో వీడియోను చిత్రీకరించారు. జూన్ 13న ఇజ్రాయిల్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఖమేనీ ప్రజలకు కన్పించడం లేదు. ఆయన ప్రసంగాలను ముందుగానే రికార్డు చేసి ప్రసారం చేస్తున్నారు. ఇరాన్ లొంగిపోవాలంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలను ఖమేనీ గత నెల 26న తోసిపుచ్చారు. ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరంపై దాడి చేయడం ద్వారా ఇరాన్ దానికి చెంపదెబ్బ కొట్టిందని వ్యాఖ్యానించారు. కాగా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉంది.

## దలైలామాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దలైలామాకు తనతో పాటు 140 కోట్ల భారతీయులు తోడుగా ఉన్నారన్నారు. ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా శాశ్వత చిహ్నమని ప్రశంసించారు. దలైలామా సందేశం అని మతాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఆయనకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. దలైలామాకు అమెరికా కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపింది. ఐక్యత, శాంతి సందేశం ద్వారా దలైలామాకు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని, టిబెటన్ల హక్కులు, స్వేచ్ఛను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది.

టిబెటన్ల భాష, సంస్కృతి, మత వారసత్వాన్ని కాపాడేందుకు మద్దతిస్తామని, టిబెటన్ల మత నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛకు మద్దతిస్తామని స్పష్టం చేసింది. భారతదేశంలోని ధర్మశాలలోని సుక్లాఖాంగ్ టిబెటన్ బౌద్ధ సముదాయంలో తన 90వ పుట్టినరోజు వేడుకలను దలైలామా ఘనంగా జరుపుకున్నారు.

## గ్లోబల్ సౌత్‌పై 'డబుల్ స్టాండర్డ్స్'



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సహకారాన్ని అందించే దేశాలు నిర్ణయాత్మక పట్టికలో స్థానం కోల్పోతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనడం కోసం ఆదివారంనాడాయన బ్రెజిల్‌కు చేరుకున్నారు. ఇక్కడి గలేయో అంతర్జాతీయ విమానాశ్రయంలో మోడీకి సాదర స్వాగతం లభించింది. బ్రిక్స్ సమ్మిట్‌లో బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షులతో సహా ఆరు సభ్య దేశాల నాయకులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా అధ్యక్షులు రామఫోసాతో బేటీ అయినట్టు ఎక్స్ వేదికగా తెలిపారు. వారిరువురూ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ఏర్పడిన ప్రపంచ సంస్థల్లో మూడింట రెండు వంతుల మందికి తగిన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సహా పలు కీలక సంస్థల్లో తక్షణ సంస్కరణల కోసం ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్ అనేది లేకపోతే, సిమ్‌కార్డు ఉన్నా నెట్‌వర్క్‌లేని మొబైల్‌ఫోన్‌లాగే ప్రపంచం ఉంటుందని ఉదహరించారు. గ్లోబల్ సౌత్ పర్యావరణం, ఆర్థిక సహకారం, స్థిరమైన అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో ముందున్నదని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సహకారం అందించే దేశాలకు నిర్ణయాధికారం లేకుండా పోయిందన్నారు. సంస్కరణల ప్రభావం సమాజంలో కనిపించాలన్నారు. బ్రిక్స్ దేశాలతో పాటు అన్ని అంశాలపై నిర్మాణాత్మక సహకారాన్ని అందించేందుకు భారతదేశం కట్టుబడి ఉన్నదని చెప్పారు. బ్రిక్స్ సమావేశంలో ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడి, గాజాలో మానవతా సంక్షోభం, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు వంటి పలు అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

## సుప్రీం నిర్ణయం పైసీపీఐ (ఎం) హర్షం

న్యూఢిల్లీ : సిబ్బంది నియామక ప్రక్రియలో ఓబీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని సీపీఐ (ఎం) స్వాగతించింది. వికలాంగులు, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించింది. సుప్రీంకోర్టు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'సుప్రీంకోర్టుకు చెందిన నాన్–జ్యుడీషియల్ సిబ్బందిలో ఎస్సీ, ఎస్టీ నియామకాలకు సంబంధించి రోస్టర్ పద్ధతిని ప్రధాన న్యాయమూర్తి అమలు చేయడం ఒక ముఖ్యమైన చర్య. నియామక నిబంధనలను సవరించేందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవారు చేపట్టిన చర్యను పార్టీ ప్రశంసిస్తోంది. ఇది నాన్–జ్యుడీషియల్ కోర్టు సిబ్బంది నియామకాల విషయంలో దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న, ముఖ్యమైన సంస్కరణ. ఇప్పటి వరకూ సానుకూల పరిధిలో లేని రంగాలకు రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలన్న దీర్ఘకాల డిమాండ్‌ను పాక్షికంగా నెరవేర్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం ఆహ్వానించదగిన చర్యే' అని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఆ ప్రకటలో తెలియజేసింది.

## యూఏఈ సరికొత్త గోల్డెన్ వీసాలు..

యూఏఈ సరికొత్త గోల్డెన్ వీసాలను ప్రకటించింది. ఇప్పటికే యూఏఈ అందిస్తున్న గోల్డెన్ వీసాలకు విశేష ఆదరణ లభిస్తుండగా, తాజాగా మరిన్ని రకాల గోల్డెన్ వీసాలను అందుబాటులోకి తెచ్చేందుకు యూఏఈ సిద్ధమైంది. ఇప్పటివరకు స్థిరాస్తుల కొనుగోలు, వ్యాపార రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేవారికి గోల్డెన్ వీసాలను జారీ చేస్తుండగా, ప్రస్తుతం నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసాలను జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. తొలుత ఈ కొత్త రకం గోల్డెన్ వీసాల జారీని భారత్, బంగ్లాదేశ్ దేశాల పౌరులకు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని కోసం భారత్‌లో రయాద్ గ్రూప్ అనే కన్సల్టెన్సీని ఎంపిక చేశారు. ఇప్పటివరకు భారత్ నుంచి దుబాయ్ గోల్డెన్ వీసా పొందేవారు స్థిరాస్తిలో కనీసం 20 లక్షల ఏఈడీ (సుమారు రూ.4.66 కోట్లు) పెట్టుబడి పెట్టేవారు లేదా వ్యాపారంలో భారీగా నిధులు ఇన్వెస్ట్ చేసేవారు. అయితే, కొత్తగా ప్రవేశపెట్టిన నామినేషన్ ఆధారిత వీసా విధానంలో లక్ష ఏఈడీలు (దాదాపు రూ.23.30 లక్షలు) ఫీజు చెల్లించడం ద్వారా జీవితకాలం చెల్లుబాటు అయ్యే వీసాను పొందవచ్చని సంబంధిత వర్గాలు ఓ వార్తా సంస్థకు తెలిపాయి. ఈ విధానం ద్వారా మూడు నెలల్లో 5 వేల మందికి పైగా భారతీయులు దరఖాస్తు చేసుకుంటారని అంచనా వేస్తున్నారు.

## టెక్సాస్‌లో వరద బీభత్సం
### 51కి చేరిన మృతుల సంఖ్య



అమెరికా టెక్సాస్‌లో వరద ప్రమాదంలో మరణాల సంఖ్య 51కి చేరింది. వేసవి శిబిరానికి వచ్చిన 15 మంది చిన్నారులు మరణించగా, మరో 27 మంది బాలికలు గల్లంతైనట్టు అధికారులు వెల్లడించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కెర్ కౌంటీలో గ్వాడాలుపే నది ఉప్పొంగడం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో నదీ తీరంలో ఉన్న శిక్షణాశిబిరాలను వరదనీరు రావడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. అనేక నివాసాలు నీట మునిగి వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. పలు వాహనాలు కొట్టుకుపోయాయి.

సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది ఇప్పటివరకు వరదల్లో చిక్కుకున్న 850 మందిని రక్షించినట్టు అక్కడి అధికారులు తెలిపారు. మరోవైపు కెర్ కౌంటీలోని గ్వాడలూప్ నది ఉప్పొంగి సమీపంలోని మిస్టిక్ క్యాంప్ వేసవి శిక్షణా శిబిరాన్ని ముంచెత్తింది. దీంతో శిబిరంలోని 27 మంది బాలికలు గల్లంతయ్యారు. వారి కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. బాలికల సమాచారాన్ని తెలపాలంటూ వారి కుటుంబాలు సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలిస్తున్నారు.

## ఎలాన్ మస్క్ కొత్త పార్టీ.. ఏం పేరంటే?



అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ మాజీ మిత్రుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అమెరికా పార్టీ అనే రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. దేశంలో రిపబ్లికన్ పార్టీ, డెమోక్రటిక్ పార్టీతో పాలు పలు పార్టీలు ఉన్నా.. ఒక పార్టీ వ్యవస్థ కొనసాగుతోందని అభివర్ణిస్తూ, దానిని దీటుగా ఎదుర్కొనేందుకు కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్లు ఎలాన్ మస్క్ ప్రకటించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, 2024 ప్రెసిడెంట్ ఎన్నికల్లో ట్రంప్ కు కుడిభుజంగా పనిచేసిన మస్క్ టంప్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రభుత్వ సమర్థత విభాగం (డిఓజిఇ) అధిపతిగా బాధ్యతలు చేపట్టి ఫెడరల్ వ్యవస్థ ఉద్యోగులను తగ్గించేందుకు రిపబ్లికన్ ప్రయత్నాలకు నాయకత్వం వహించి, ప్రెసిడెంట్ ట్రంప్ తో తీవ్ర విభేదాల వల్లవైట్ హౌస్ కు దూరమయ్యాడు. ముఖ్యంగా, ట్రంప్ తీసుకువచ్చిన బిగ్, బ్యూటిఫుల్ బిల్ విషయంలో ట్రంప్ తో విభేదించి ఆయనకు మస్క్ దూరమయ్యాడు. ఈ ప్రణాళిక అమెరికారుణాన్ని దెబ్బతీస్తుందని,ఆరోపించిన మస్క్ దీనికి ఓటు వేసిన అమెరికా కాంగ్రెస్ సభ్యులను ఓడించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అందుకే అమెరికా పార్టీ ని ప్రారంభించారు. తన లక్ష్యాలను సాధించేందుకు స్వయంగా కొత్త రాజకీయ పార్టీ ని ప్రకటిస్తూ, అమెరికా ప్రజలకు వారు కోల్పోతున్న స్వేచ్ఛ కల్పిస్తానని వాగ్దానం చేస్తున్నారు ప్రస్తుతం ఉన్నది ప్రజాస్వామ్యం కాదని, వ్యర్థమైన, అవినీతితో కూడిన విధానాలతో దేశాన్ని దివాలా పరిస్థితిలోకి తీసుకుపోతున్న ఒకే పార్టీ వ్యవస్థ అని ఎలాన్ మస్క్ విమర్శించారు. శతాబ్దాలుగా అమెరికా రాజకీయాలను శాసిస్తున్న రెండు పార్టీల వ్యవస్థ నుంచి మీరు స్వతంత్రం కోరుతున్నారా అని కోరుతూ నిర్వహించిన పోల్ ఫలితాలను మస్క్ అమెరికా స్వాతంత్ర దినం జూలై 4న అప్ లోడ్ చేశారు. ఆ పోల్ లో 12 లక్షలమంది అమెరికన్ పౌరులు పాల్గొన్నారు. రెండు పార్టీల వ్యవస్థ ఒక పార్టీ వ్యవస్థగా మారిన ఈ తరుణంలో మీరు కొత్త రాజకీయ పార్టీని కోరుతున్నారని, అది మీకు లభిస్తుందని ఎలాన్ మస్క్ ఎక్స్ లోని తన పోస్ట్ లో పేర్కొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఆరోగ్య సిరి ఉసిరి.. వీళ్లకు మాత్రం వేరీ డేంజర్ గురూ..!



ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉసిరి తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సర్జరీ చేయించుకోవాలని అనుకున్న వారు కనీసం 2 వారాల పాటు ఉసిరిని తినకూడదు. మధుమేహం ఉన్నవారు ఉసిరి తినాలనుకుంటే వైద్యులను సంప్రదించిన తర్వాతే తినాలి. టైప్-1, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి మంచిదని భావించినప్పటికీ, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారికి మంచిది కాదు. ఉసిరి ఎంతో ఆరోగ్యకరమైనది. అయినప్పటికీ కొన్ని సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకోవడం వల్ల ఇబ్బందులు రావొచ్చు. ఎసిడిటీ సమస్యలతో బాధపడుతున్న వారు ఉసిరిని తీసుకుంటే.. మరింత తీవ్రతరమవుతుంది. ఉసిరిలో అధిక మొత్తంలో టానిన్లు ఉంటాయి. ఇవి ప్రేగులపై ప్రభావాన్ని చూపుతాయి. కొన్నిసార్లు మలబద్ధకానికి దారితీస్తాయి. ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. కానీ ఎక్కువగా తీసుకుంటే, అది కడుపు సమస్యలు, విరేచనాలు, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఉసిరి మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది కొన్ని సందర్భాల్లో నిర్జలీకరణ, బరువు తగ్గడానికి కూడా దారితీస్తుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉసిరి తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సర్జరీ చేయించుకోవాలని అనుకున్న వారు కనీసం 2 వారాల పాటు ఉసిరిని తినకూడదు. మధుమేహం ఉన్నవారు ఉసిరి తినాలనుకుంటే వైద్యులను సంప్రదించిన తర్వాతే తినాలి. టైప్-1, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి మంచిదని భావించినప్పటికీ, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారికి మంచిది కాదు.

## టమాటా మీరు తింటున్నారా..



టమోటా.. ప్రతి ఇంట్లో ఈ కూరగాయ లేకుండా వంట సాధ్యం కాదు. దీనిని ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. టమాటా వంటకాల రుచిని పెంచుతుంది. అంతే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. టమోటా.. ఈ పేరు వినని వారు దాదాపు ఉండరు. టమోటా సోలనేసి కుటుంబానికి చెందిన కూరగాయ మొక్క. ప్రతి భారతీయ ఇంట్లో ఈ కూరగాయ లేకుండా వంట సాధ్యం కాదు. దీనిని ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. టమాటా వంటకాల రుచిని పెంచుతుంది. అంతే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు గుండెకు హాని కలిగించే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. టమోటాలలో ఉండే పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. టమోటాలలో విటమిన్ ఎ తో పాటు లుటిన్, బీటా-కెరోటిన్, జియాక్సంతిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి. వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత నుంచి రక్షించడంలో సహాయపడతాయి. డిజిటల్ పరికరాలు విడుదల చేసే నీలి కాంతి నుంచి కళ్ళను రక్షించడంలో కూడా ఇవి సహాయపడతాయి. టమోటాలలో లభించే లైకోపీన్ క్యాన్సర్ నివారణకు కూడా సహాయపడుతుంది. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. టమోటాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితోపాటు వీటిల్లోని లైకోపీన్ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రెండు అంశాలు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా ఆరోగ్యకరమైన చర్మం మీసొంతం అవుతుంది. అంతే కాదు, సూర్యకాంతి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో, చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ కె, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, శరీరానికి తక్షణ శక్తిని అందించడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతే కాదు టమోటాలలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫలితంగా ఇది అతిగా తినడం ధోరణిని తగ్గిస్తుంది.

## ఉదయాన్నే ఖాళీకడుపుతో మునగాకు నీరు తాగితే..!






తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ను నియంత్రిస్తుందిఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, డయాబెటిక్ రోగులకు మరియు ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్విషీకరణ, ఎనర్జీ బూస్ట్నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి.మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి వినియోగంలో ఉంటూ వస్తోంది. పరగడుపున తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి మునగాకు నీరు ఉపయోగపడుతుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. నొప్పి నివారణదీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత మరియు బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. మెటబాలిజం బూస్ట్, బరువు తగ్గడంమునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ను నియంత్రిస్తుందిఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, డయాబెటిక్ రోగులకు మరియు ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్విషీకరణ, ఎనర్జీ బూస్ట్నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. చర్మ ఆరోగ్యం, రక్తహీనత చికిత్సవిటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది.

## ఖర్జూరాలను ఇలా నానబెట్టి తింటే..

### బంపర్ బెనిఫిట్స్..!



పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ముఖం మెరుస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినటం వల్ల పొటాషియం అధికంగా లభిస్తుంది. దీని రక్తపోటును నియంత్రించవచ్చు. దీనితో పాటు, పెరిగిన కొలెస్ట్రాల్ నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పోషకాలు అధికంగా ఉండే ఖర్జూరాన్ని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు. ఖర్జూరాలు అనేక పోషకాలను కలిగి ఉన్న డ్రై ఫ్రూట్స్. అవి చూడటానికి చిన్నగా కనిపించినప్పటికీ, వాటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. ఖర్జూరలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ B1, B 2, B3, B5 వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వివిధ రకాల అమైనో ఆమ్లాలతో పాటు సెలీనియం, మాంగనీస్, కాపర్, మెగ్నీషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరాలను కొందరు నీళ్లలో నానబెట్టి తింటారు. మరికొందరు పాలలో నానబెట్టి తింటూ ఉంటారు. అయితే, ఎలా తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది? నీటికి బదులుగా పాలలో నానబెట్టిన ఖర్జూరాలు తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి12 మరియు అనేక ఇతర ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, సహజ చక్కెర, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే అనేక ఇతర ఖనిజాలు ఉంటాయి. ఖర్జూరాన్ని పాలలో నానబెట్టి తినేటప్పుడు, దాని పోషకాలు పాలలో కలిసిపోతాయి. దాని ప్రయోజనాలు పెరుగుతాయని చెబుతున్నారు. పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇది పిల్లలు, వృద్ధులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. పాలలో నానబెట్టిన జీర్ణ ఫైబర్ అధికంగా ఉండే ఖర్జూరాన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేస్తుంది. దీని వినియోగం మలబద్ధకం, అజీర్ణం, జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఖర్జూరాలలో మంచి మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. పాలలో నానబెట్టి తాగడం వల్ల అలసట, బలహీనత నుండి ఉపశమనం లభిస్తుంది. కేలరీలు, పోషకాలు అధికంగా ఉండే పాలు, ఖర్జూరాలు తీసుకోవడం వల్ల బరువు పెరిగేందుకు దోహదం చేస్తుంది. తక్కువ బరువు ఉండి బరువు పెరగాలనుకునే వారు పాలలో నానబెట్టిన ఖర్జూరాలు తినవచ్చు అంటున్నారు నిపుణులు. పాలు, ఖర్జూరం రెండింటిలోనూ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ముఖం మెరుస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినటం వల్ల పొటాషియం అధికంగా లభిస్తుంది. దీని రక్తపోటును నియంత్రించవచ్చు. దీనితో పాటు, పెరిగిన కొలెస్ట్రాల్ నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పోషకాలు అధికంగా ఉండే ఖర్జూరాన్ని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు.

## బెల్లం టీ తాగితే ఇన్ని లాభాలా ?

బెల్లం, అల్లం కలిపిన టీ ఆరోగ్యానికి మంచిది. బెల్లం టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి. బెల్లం లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడతాయి. వర్షాకాలంలో చలిగా అనిపిస్తే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి బెల్లం టీ తాగవచ్చు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోంది. వర్షాలు పడటంతో కొత్త నీరు వచ్చి చేరుతుంది. దీంతో పాటుగా ఈగలు, దోమల బెడదతో సీజనల్ వ్యాధులు కూడా విజృంభిస్తుంటాయి. అందుకే వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవటం చాలా ముఖ్యం. వర్షాకాలంలో చాయ్, కాఫీలు, సూప్‌లు వంటివి ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. అయితే, కాఫీ, టీ స్థానంలో బెల్లం టీని ట్రై చేయండి. ఇది రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడుతుంది. బెల్లం టీని తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి మేలు చేస్తాయి.బెల్లం, అల్లం కలిపిన టీ ఆరోగ్యానికి మంచిది. బెల్లం టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి. బెల్లం లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడతాయి. వర్షాకాలంలో చలిగా అనిపిస్తే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి బెల్లం టీ తాగవచ్చు. బెల్లం వేడిని ఉత్పత్తి చేస్తుందని, శరీరాన్ని వెచ్చగా ఉంచుతుందని నమ్ముతారు. బెల్లం టీలో కడుపు సమస్యను తగ్గించే శక్తి ఉంటుంది. దీంతో పాటు జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

## చక్కగా కొవ్వును కరిగించే చెక్క..!



అంతేకాకుండా, దాల్చిన చెక్క నీటితో ఇపీరియడ్స్ పెయిన్ సమస్యను దూరం చేసుకోవడానికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇది చర్మానికి మెరుపును తెస్తుంది. జుట్టు మూలాలను బలపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని డీటాక్స్ చేసి మొటిమల నుంచి రక్షిస్తాయి. దాల్చిన చెక్కను తింటుంటే కేశాలు పొడవుగానూ, మందంగానూ పెరుగుతాయి. మన భారతీయ మసాలా రుచులను సుసంపన్నం చేస్తున్న సుగంధ ద్రవ్యం దాల్చిన చెక్క. ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ దాల్చిన చెక్కను వాడుతున్నారు. దాల్చిన చెక్కలోని ఔషధ గుణాలు అనేక రోగాలకు చెక్ పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచే గొప్ప గుణం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మధుమేహం నియంత్రణలో దాల్చిన చెక్క ఉపయోగం అంతాఇంతాకాదు. దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ కె, యాంటీ బాక్టీరియల్-యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి.

దాల్చన చెక్కతో తయారు చేసిన నీటిని తీసుకోవటం వల్ల ఈ లాభాలు రెట్టింపు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీటిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. దాల్చిన చెక్కలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం కడుపులో గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే పాలీఫెనాల్స్, ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీని వినియోగం జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. దాల్చిన చెక్కలో థర్మోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీర వేడిని పెంచడం ద్వారా కొవ్వును కాల్చడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది.

అంతేకాకుండా, దాల్చిన చెక్క నీటితో ఇపీరియడ్స్ పెయిన్ సమస్యను దూరం చేసుకోవడానికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇది చర్మానికి మెరుపును తెస్తుంది. జుట్టు మూలాలను బలపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని డీటాక్స్ చేసి మొటిమల నుంచి రక్షిస్తాయి.

దాల్చిన చెక్కను తింటుంటే కేశాలు పొడవుగానూ, మందంగానూ పెరుగుతాయి.

# సినిమా



## మెగాఫోన్ పట్టిన 'కేరాఫ్ కంచరపాలెం' నిర్మాత.. ఇంట్రెస్టింగ్‌గా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' టీజర్

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి ఇప్పుడు మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా మారింది. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తుండగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ు% ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వెండితెరకు పరిచయం చేస్తుండగా.. రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## 20 ఏళ్లకే హీరోయిన్‌గా ఎంట్రీ.. 40 ఏళ్ల బాలీవుడ్ స్టార్‌తో సినిమా..

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ మూవీ దురంధర్  సంజయ్ దత్, ఆర్.మాధవన్, అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా కీలక పాత్రల్లో నటించారు. నేడు (జూలై 6) రణ్‌వీర్ బర్త్‌డే సందర్భంగా దురంధర్ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో హీరో మాస్ అవతార్‌లో కనిపించాడు. అలాగే ఓ హీరోయిన్‌ను ఎత్తుకుని తిప్పుతూ కనిపించాడు.

చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా..

ఆ హీరోయిన్ మరెవరో కాదు.. చైల్డ్ ఆర్టిస్ట్ సారా అర్జున్. ప్రముఖ నటుడు రాజ్ అర్జున్ కూతురే సారా. సౌత్‌లో బాలనటిగా ఎన్నో సినిమాలు చేసిన ఆమె.. దురంధర్‌తో హీరోయిన్‌గా వెండితెరపై ఎంట్రీ ఇస్తోంది. ఈమె తెలుగులో దాగుడుమూత దండాకోర్ చిత్రంలో రాజేంద్రప్రసాద్ మనవరాలిగా నటించింది. నాన్న మూవీలో విక్రమ్ కూతురిగా మెప్పించింది. తమిళ, హిందీ భాషల్లో పలు చిత్రాలు చేసింది. పొన్నియన్ సెల్వన్ మూవీలో ఐశ్వర్యరాయ్ చిన్ననాటి పాత్రలో మెరిసింది.

20 ఏళ్ల ఏజ్ గ్యాప్

చైల్డ్ ఆర్టిస్ట్‌గా బోలెడంత పాపులారిటీ సంపాదించిన సారా.. అప్పుడే హీరోయిన్‌గా మారడంతో సినీప్రియులు ఆశ్చర్యపోతున్నారు. అందులోనూ 40 ఏళ్ల రణ్‌వీర్‌తో 20 ఏళ్ల సారా కలిసి నటించడంపై అప్పుడే చర్చ మొదలైంది. వీళ్లిద్దరూ జంటగా నటించారా? లేదంటే ఏదైనా మిషన్ కోసం ఇలా కలిశారా? అన్నది క్లారిటీ రావాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది. అదే రోజు ప్రభాస్ ది రాజాసాబ్ మూవీ రిలీజ్ అవుతుండటం గమనార్హం.





## 'లక్కీ భాస్కర్' సీక్వెల్ చేస్తా: వెంకీ అట్లూరి

**హైదరాబాద్:** దుల్కర్ సల్మాన్ హీరోగా దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందించిన చిత్రం 'లక్కీ భాస్కర్' బ్యాంకింగ్ సెక్టార్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్ తీసే ఆలోచనలో ఉన్నట్లు వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'లక్కీ భాస్కర్'కు తప్పకుండా సీక్వెల్ ఉంటుందన్నారు. సీక్వెల్‌కు సంబంధించిన ఇతర వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. 'లక్కీ భాస్కర్' విజయం తర్వాత సూర్య హీరోగా వెంకీ కొత్త సినిమా రూపొందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా అధికారికంగా ప్రారంభమైంది. సూర్య 46వ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "లక్కీ భాస్కర్ సక్సెస్ అయ్యాక బయోపిక్స్ చేయాలని పలువురు నిర్మాతలు నన్ను సంప్రదించారు. కానీ, నాకు మాత్రం వాటిని తెరకెక్కించడం ఇష్టం లేదు. అదే విధంగా థ్రిల్లర్, పీరియాడిక్ చిత్రాలు రూపొందించాలనే ఆసక్తి లేదు. కుటుంబం మొత్తం కలిసి కూర్చొని చూసేలా అందమైన కుటుంబ కథా చిత్రాలను చేయాలనిపించింది. అందుకు అనుగుణంగానే ఇప్పుడు సినిమా చేస్తున్నా" అని అన్నారు. సూర్యకు తాను వీరాభిమానిని అని అన్నారు. సూర్యకు తాను రెండు, మూడు కథలు చెప్పానని.. అందులో నుంచి ఆయన ఒక స్టోరీ ఎంచుకున్నారని తెలిపారు. ఇది పూర్తిగా కుటుంబ కథా చిత్రమన్నారు. తెలుగు, తమిళ భాషల్లో నిర్మితం కానున్న ఈ సినిమా వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు రానుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మమితా బైజు (%మీఱఎఱ్తు ద్ఱుబజు%) కథానాయిక. రవీనా టాండన్, రాధిక కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నాకొక ఐడెంటిటీ ఇచ్చారు.. స్టేజ్‌పై సమంత ఎమోషనల్



ఇంటర్నెట్‌డెస్క్: నటి సమంత తానా వేడుకల్లో పాల్గొన్నారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమ పట్ల భావోద్వేగానికి గురయ్యారు. "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా భావించారు. నాపై ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ శిరస్సు వంచి నమస్కారం చేశారు. "కెరీర్ పరంగా ముఖ్యమైన దశలో ఉన్నాను. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించా. నిర్మాతగా 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. మంచి ఫలితాన్ని అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఏదైనా తప్పు చేసినా.. మీరు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. అందుకు గర్వపడుతున్నా. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు. మీరు నాకొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు. 'ఓబేబీ' మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరడం మీవల్లే సాధ్యమైంది. ప్రాంతాలను బట్టి మీరు నాకు దూరంగా ఉండొచ్చు.. కానీ మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్నారు.

## అడివి శేష్ 'డెకాయిట్' షూటింగ్‌లో జాయిన్ అయిన మృణాల్ ఠాకూర్



టాలీవుడ్ యువ నటుడు అడివి శేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఈ సినిమాను హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తుండగా.. ఇటీవలే విడుదలైన సినిమా పవర్-ప్యాక్డ్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో నటి మృణాల్ ఠాకూర్ జాయిన్ అయ్యింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రకటించారు. ప్రస్తుత షెడ్యూల్‌లో మేకర్స్ అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, అనురాగ్ కశ్యప్, కామాక్షి భాస్కర్ల వంటి ప్రముఖ నటులు కూడా భాగమయ్యారు. ఈ సినిమాకు అడివి శేష్ మరియు షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సుప్రియ యార్లగడ్డ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

# టెక్నాలజీ వినియోగించండి..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హెూటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చున్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం%-% మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# చంద్రబాబు వంద చెబితే..
# లోకేష్ రెండొందలు చెబుతున్నాడు

-మొదటిపేజీ తరువాయి

తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు తేరగా ఉన్నారా?. ఒక్కసారి గ్రామాల్లో తిరగండి.. ఎవరికి మక్కెలు విరగకొడతారో తెలుస్తుంది.

మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్ళని అనలా? వద్దా?. కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోతారు. చంద్రబాబు వంద అబద్దాలు చెబితే.. లోకేష్ రెండు వందల అబద్దాలు చెబుతారు. ఏప్రిల్.. మే మాసంలో రైతులు అన్నదాత సుఖీభవ ఇస్తామని లోకేష్ అసెంబ్లీ సాక్షిగా చెప్పాడు. ఇప్పుడు ఏ నెల నడుస్తుందో రైతులు,ప్రజలు గుర్తించాలి. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు వెళ్ళాలి అని బొత్స పిలుపు ఇచ్చారు.

పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి వంగా గీతా మాట్లాడుతూ.. ఎన్నికల తరువాత పిఠాపురంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాకు వెన్నంటే ఉన్నారు. ఏలేరు వరదల సమయంలో జగన్ వెంట జనం ఉన్నారు అని చూపించారు.

దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక వీదికో రెండు బెల్టు షాపులు పెట్టారు. నాణ్యమైన గంజాయి వ్యాపారం చేసి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారు. చంద్రబాబు మాటలను రాష్ట్ర ప్రజలు విశ్వసించరు. చంద్రబాబు మాటలకు విలువలు.. విశ్వసనీ



యత ఉండదు. అందుకే బాబు హామీలకు నాది భాధ్యత అని గత ఎన్నికల్లో పవన్ చెప్పారు. ఇద్దరు మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారు.

ధాన్యాగారంగా ఉన్న పిఠాపురంలో ఇప్పుడు రైతుల పరిస్థితి ఏమిటీ?. నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన చంద్రబాబు.. ఇప్పటి వరకు కుప్పాన్ని...స్వర్ణ కుప్పం ఎందుకు చేయ్యలేదు. సుపరిపాలనలో తొలి అడుగుకు టీడీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేస్తున్నారు.

జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అయిన తరువాత పిఠాపురం నియోజకవర్గం కు పవన్ ఎన్నిసార్లు వచ్చారు?. పిఠాపురం లో ప్రజల సమస్యల మీద ఒక్క క్షణం ఆలోచించే పరిస్థితిలో లేరు. వాలంటీర్ల ద్వారా అదృశ్యమయ్యారని చెప్పిన పవన్.. మరి ఆ మహిళలను వెనక్కి తీసుకువచ్చారా?. కాపు సామాజిక వర్గంలో యువత పవన్ ను హీరోగా భావించి వెనుక తిరిగారు. వారంతా ఇప్పుడు తమను తాము ప్రశ్నించుకోవాలి. పవన్ ముఖ్యమంత్రి అవ్వడం కోసం పార్టీ పెట్టారా?. లేదంటే చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేయ్యడానికి పార్టీని పెట్టారా? చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయ్యాలని తాపత్రాయ పడే పవన్ ను హీరోగా చూడడం ఖర్మ.

వంగవీటి మోహన రంగా , ముద్రగడ పద్మనాభం లాంటి వాళ్ళను కాపులు హీరోలుగా చూడాలి. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి..బయటకు వచ్చి మైక్ పట్టుకున్న వ్యక్తిని హీరోగా చూడడం దౌర్భాగ్యం. రానున్న రోజుల్లో పవన్ కల్యాణ్‌కు, వంగా గీతా కు మధ్య ఉన్న వ్యత్యాసం పిఠాపురం ప్రజలకు కచ్చితంగా తెలుస్తుంది. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురం లో పవన్ అంతం అయ్యేలా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి.

తోట నరసింహం మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి వైఎస్ జగన్. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. మేనిఫెస్టోను భగవత్ గీత,బైబిల్,ఖురాన్ గా ఆరాధించారు. మరో 15-20 ఏళ్ళు కూటమి కలిసే ఉంటుందని పవన్ అంటున్నారు. పిఠాపురం లోనే కూటమీకి బీటలు వారాయి. జెండాలతో.. కుర్చీలతో కూటమి నేతలు కొట్టుకుంటున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

**కాకినాడ :** కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్ళుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు.



మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాదగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళుతుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

**న్యూఢిల్లీ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## నెలాఖరులోగా మార్కెట్
## యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నారా లోకేష్ సూచించారు రాష్ట్రంలో వైయస్ జగన్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని ప్రతి మంచి పనిని వారు వ్యతిరేకిస్తున్నారని మనం ప్రజలకి వాస్త విషయాలు ఎప్పటికప్పుడు చెబుతూ ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకుల సైతం నిత్యం కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ పార్టీ కార్యకర్తలని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అందరూ నాయకులు ఆ విధంగా పని చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నారా లోకేష్ నెల్లూరు పర్యటన విజయవంతం చేశారు అడుగడుగునా మంత్రి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి

## ఇండోసోల్ వద్దు

**నెల్లూరు :** కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. "అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్‌ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్ట్‌లు అంటున్నారు.అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

## జీరో పావర్టీ దిశగా
## రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి అనగాని

**తిరుపతి:** జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకోసం నియోజకవర్గాలు, జిల్లాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్, పీ-4పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజన్ ప్లాన్ తయారీకి ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి. తిరుపతి జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టాలి. బంగారు



కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూడా కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి ఆదుకున్నామన్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.